WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 06 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 159
పేజీలు: 08 | వెల: రూ.2:00

# ఉద్యోగులకు రెండు డీఏలు

## తక్షణమే ఒక డీఏ అమలు.. మరొకటి ఆరు నెలల తరువాత..



హైదరాబాద్,జూన్5(సాక్ష్యం): తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. రెండు డీఏలు ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ మధ్యాహ్నం నుంచి సుదీర్ఘంగా సమావేశమైన మంత్రివర్గంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యపై చర్చించారు. వీటితోపాటు మరిన్ని ప్రజాసమస్యలపై సమాలోచనలు జరిపారు. ఒకటి కాదు రెండు కాదు దాదాపు ఐదు గంటల పాటు మంత్రివర్గం సమావేశం జరిగింది. అందులో ఉద్యోగుల సమస్యలు, వారి డిమాండ్‌లపై చాలా సమయం చర్చించారు. ఇలా చర్చించిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇవ్వాలని నిర్ణయించారు. ఒక డీఏ ఇప్పుడు ఇవ్వాలని, మరో డీఏ ఆరు నెలల తర్వాత ఇవ్వబోతున్నారు. మిగతా డిమాండ్‌లపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ అందించిన నివేదిక ఆధారంగా చర్చించారు. ఆరోగ్య భద్రత, పెండింగ్ బిల్లుల విషయంలో కార్యాచరణ త్వరలోనే ప్రకటించనున్నారు. పెండింగ్ బిల్లులకు ప్రతినెలా రూ.700 కోట్లు కేటాయిస్తామన్నారు. చాలా కాలంగా నడుస్తున్న ప్రచారనికి ప్రభుత్వం ఫుల్‌స్టాప్ పెట్టింది. రిటైర్ అయ్యాక పదవీకాలం పొడిగింపు ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలతోపాటు మెట్రో రెండో విడత విస్తరణపై కూడా చర్చించారు.

మిగతా 2 లో..

- ఉద్యోగుల డిఎ డిమాండ్లపై సానుకూలత
- పెండింగ్ బిల్లులపై సమావేశంలో చర్చ
- ఆరోగ్య భద్రతపైనా తారలో నిర్ణయం
- పెండింగ్ బిల్లులకు ప్రతినెలా రూ.700 కోట్లు
- పదవీకాలం పొడిగింపు ఉండదన్న ప్రభుత్వం
- ప్రభుత్వ ఉద్యోగుల సమస్యపై కీలక చర్చ
- సుదీర్ఘంగా సాగిన మంత్రివర్గ సమావేశం
- మెట్రో రెండో విడత విస్తరణపై చర్చలు
- ములుగు జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ
- ఇంచర్లలో 12 ఎకరాలు కేటాయింపు
- డ్వాక్రా సంఘాల సంభ్యులకు ప్రమాద బీమా
- లోన్ బీమా చెల్లింపులకు అంగీకారం
- 70 కోట్ల రూపాయలు విడుదల
- గ్రామీణ రోడ్ల ఆధునీకరణకు చర్యలు
- ఉద్యోగుల డిఎ డిమాండ్లపై సానుకూలత



## 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాం

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డీఏ కృషి
ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ,జూన్5(సాక్ష్యం): పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. ప్రజలను పేదరికం నుంచి బయట పడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు ఎన్‌డీఏ

మిగతా 2 లో..



## ఫీజులుకట్టనందుకు ఇంత దాష్టీకమా!?

స్కూళ్లు పెట్టింది కేవలం ఫీజుల కోసమేనా?
ఢిల్లీలోని ప్రైవేట్ స్కూలుకు హైకోర్టు చివాట్లు

న్యూఢిల్లీ,జూన్5(సాక్ష్యం): ఫీజులు రాబట్టుకునేందుకు విద్యార్థుల పట్ల దాష్టీకం ప్రదర్శించిన ఓ స్కూల్‌కు ఢిల్లీ హైకోర్టుగా గట్టిగా చివాట్లు పెట్టింది. స్కూళ్లు ఉన్నవి కేవలం ఫీజులు వసూలు చేయడానికే కాదని, విద్యాబుద్ధులు కూడా

మిగతా 2 లో..



## హైదరాబాద్‌లో రఫేల్ ప్రధాన భాగాల తయారీ!

- ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాల ఉత్పత్తి
- టాటా, డసో మధ్య కుదిరిన ఒప్పందం
- మేక్ ఇన్ ఇండియాలో కీలక ముందడుగు
- ఏరో హబ్‌గా మారనున్న హైదరాబాద్



హైదరాబాద్,జూన్5(సాక్ష్యం): మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో మరో కీలక ముందడుగు పడింది. భారత వైమానిక దళంలో కీలకంగా వ్యవహరిస్తున్న రఫేల్ యుద్ధవిమానాల తయారీకి సంబంధించి టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్, ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్ సంస్థల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. రఫేల్ యుద్ధ విమానాలకు చెందిన ప్రధాన భాగాలు హైదరాబాద్‌లో తయారు చేయాలని రెండు సంస్థలు ఒప్పందానికి వచ్చాయి. రఫేల్ ఎయిర్ క్రాఫ్ట్ విడిభాగాలు ఫ్రాన్స్‌కు వెలుపల తయారు కావడం ఇదే మొదటిసారి. ఏరోస్పేస్ రంగంలో భారత్ గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందని చెప్పడానికి తాజా ఒప్పందాన్ని ఓ ఉదాహరణగా చెప్పవచ్చు. హైదరాబాద్‌లోని టీఏఎస్ రఫేల్ ప్రధాన భాగాలను తయారుచేయనుంది. యుద్ధ విమానాల తయారీలో మరింత వేగం పెంచేందుకు ఈ ఒప్పందం

మిగతా 2 లో..

## తెలంగాణలో హ్యుందాయ్ భారీ పెట్టుబడులు

కార్ల మెగా టెస్ట్ సెంటర్ ఏర్పాటు
675 ఎకరాల్లో రూ.8,528 కోట్లతో ప్రాజెక్టు



హైదరాబాద్,జూన్5(సాక్ష్యం): ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన దక్షిణ కొరియా ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ మోటారు కంపెనీ తెలంగాణలో కార్ల మెగా టెస్ట్ సెంటర్‌ను స్థాపించనుంది. దాని భారతీయ విభాగమైన హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్(హెచ్‌ఎంఐఈ) ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఈ పని చేయనుంది. ఇందులో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతోపాటు అత్యాధునిక కార్ల తయారీ సౌకర్యం(విద్యుత్ వాహనాలు సహా) ఉంటుంది. ఈ కంపెనీ జహీరాబాద్‌లోని నిమ్జ్‌లో 675 ఎకరాల్లో సుమారు రూ.8,528 కోట్ల భారీ పెట్టుబడులు పెట్టనుంది. రాష్ట్రంలో ముందుగా గ్లోబల్ ఇన్నోవేషన్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) సెంటర్‌ను మాత్రమే స్థాపించాలని హ్యుందాయ్ మోటార్స్

మిగతా 3 లో..

## నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

నేటి విచారణకు హాజరు కానున్న ఎంపి ఈటల
9న హరీష్ రావు, 11న కెసిఆర్ విచారణకు హాజరు

హైదరాబాద్,జూన్5(సాక్ష్యం): తెలంగాణలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాజకీయ నాయకులకు కూడా నోటీసులు ఇచ్చింది. వీరిని విచారించేందుకు గురువారం కాళేశ్వరం కమిషన్ హైదరాబాద్ కు చేరుకుంది. విచారణలో భాగంగా శుక్రవారం బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ను ప్రశ్నించనుంది. తర్వాత ఈనెల 9న బిఆర్‌ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు.. 11న మాజి సిఎం కెసిఆర్ ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన నుంచి

మిగతా 3 లో..

## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

- ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి
- నెలలోపే నంబాల తరవాత మరో అగ్రనేత హతం
- సింహాచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన



రాయ్‌పూర్,జూన్5(సాక్ష్యం): మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు– భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు

మిగతా 2 లో..

## తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు

- స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి
- ఆర్సీబి జట్టుకు సన్మానంపై పలు ప్రశ్నలు
- బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ
- తొక్కిసలాట ఘనటపై పోలీసుల కేసు నమోదు
- దర్యాప్తును సిఐడికి అప్పగించిన ప్రభుత్వం
- ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశం

3 లో



## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

హుటాహుటిన ఎఐజి ఆస్పత్రికి తరలింపు
ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్న హరీష్‌రావు

హైదరాబాద్,జూన్5(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను వెంటనే గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురైనట్టు గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకంగా

మిగతా 2 లో..

## ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక ఆందోళన

57మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు
12మంది అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

3 లో



# సంపాదకీయం

## పర్యావరణ విధ్వంసం ఆగేదెప్పుడు?

ఏటా జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నా....ప్రయోజనాలు, విధ్వంసాల గురించి చర్చించుకుంటున్నా మార్పు మాత్రం కానరావడం లేదు. ఈ భూమి ఏమైతే మనకేంటి అన్న ధోరణిలో పాలకులు, ప్రజలు ఉన్నారు. ప్రకృతికి మనిషే ప్రథమ శత్రువుగా మారాడు. అదే మనలను విధ్వంసం చేస్తోంది. రకరకాల జబ్బులకు కారణమవుతోంది. అయినా మనలను మనం సంస్కరించుకోలేక పోతున్నాం. దుష్పరిణామాలపై మేల్కోవడం లేదు. సంస్కరించుకుని పయనించలేక పోతున్నాం. ఏటా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఉపన్యాసాలు ఇవ్వడం,మొక్కలు నాటడంతో పని పూర్తి చేస్తున్నారు. కానీ కార్యాచరణ కానరావడం లేదు. ప్రధానంగా ప్లాస్టిక్ భూతం కలిగిస్తున్న దుష్ఫలితాలపై చర్చించడం లేదు. ప్లాస్టిక్ మన జీవితంలో భగంగా మారింది. దానిని బయటపడేయంతో చేతులు దులుపుకుంటున్నాం. చెట్లను పూర్తిగా నరికేశాం. అసలు అడవులను పూర్తిగా నిర్మూలించాం. కొండలను పిండి చేసి వాటి మనుగడ లేకుండా చేస్తున్నాం. పశువులను కూడా బతకనీయ కుండా మనం ఆహారంగా తీసుకుంటున్నాం. అడవుల నరికివేత వల్ల జంతువులు పూర్తిగా తగ్గిపోయాయి. కొతులు గ్రామాలపై పడి ప్రజలను రక్కుతున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. పంటల కోసం విపరీతంగా రసాయన ఎరువులు వాడేస్తున్నాం. ఇవన్నీ మనకు క్యాన్సర్ లాంటి జబ్బులకు కారణం అవుతున్నాయి. ఇవన్నీ తెలిసీ జరుగుతున్న అతిపెద్ద పొరపాట్లు. అయినా మనకు జ్ఞానోదయం కలగడం లేదు. యూరోప్ దేశాల్లో ప్రకృతి పరిరిక్షణకు ప్రాధాన్యం ఇస్తుంటే మనం మాత్రం విధ్వంసం సృష్టిస్తున్నాం. నదులను, చెరువులును మింగేస్తున్నాం. భారీ వర్షాలుకురిసినప్పుడు ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోయాక కానీ మనకు తెలిసి రావడం లేదు. గతేడాది బుడమేరు, ఖమ్మం ఘటనలు ఇంకా మన కళ్లముందే కదలాడుతున్నాయి. ఏటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పడంలేదు. ఉత్తరాదిలో ముఖ్యంగా అసోం తదితరరాష్ట్రాల్లో అప్పుడే వరదలు మొదలయ్యాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. వరదనీరు సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. ఏటా కృష్ణా,గోదావరి జలాలు సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తడం ఆనవాయితీగా మారింది. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగి పోతున్నా మేల్కోవడం లేదు. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్ధవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు,అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ నేటికీ ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. ఇటీవల ఆర్థిక నగరం ముంబయి ముంపునకు గురైంది. ఇవన్నీ పర్యావరణ విధ్వంసానికి కారణంగా చూడాలి. వీటిని నిరోధించేలా మన కార్యాచరణ ఉంటే తప్ప భవిష్యత్ ఉత్పాతాలను తట్టుకోలేమని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

## సామాన్యుల ప్రాణాలకు విలువ లేదా?

### సామాన్యుడి ప్రాణం చాయ్‌కంటే చౌక
### వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా పోస్ట్‌తో సర్వత్రా చర్చ

న్యూఢిల్లీ,జూన్5(సాక్ష్యం): మనదేశంలో సామాన్యుల ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా ఆందళన వ్యక్తం చేశారు.ఆర్సీబీ విజయోత్సవాల వేళ సంభవించిన తొక్కిసలాట ఘటన పెను విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదానికి కర్ణాటక ప్రభుత్వం వైఫల్యమే కారణమంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలపై ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా చేసిన పోస్ట్ చర్చనీయాంశమైంది. గతంలో జరిగిన పలు తొక్కిసలాట ఘటనలను ప్రస్తావిస్తూ.. సామాన్యుడి ప్రాణాలకు విలువ లేదా అని ఆయన ప్రశ్నించారు. దిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట.. కుంభమేళాలో తొక్కిసలాట.. బెంగళూరులో తొక్కిసలాట.. ఈ ఘటనలో డజన్లకొద్దీ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. కానీ, ఇంతవరకూ ఎవరూ బాధ్యత తీసుకోలేదు. రాజీనామాలు చేయలేదు. పాఠాలు నేర్చుకోలేదు. మన దేశంలో సామాన్యుడి ప్రాణాలు అమూల్యమైనవి కావా? అంత విలువ లేదా? వారి ప్రాణం విలువ కప్ చాయ్ కంటే చౌకగా మారింది. ఇలాంటి ఘటనల తర్వాత అంతా యథావిధిగానే ఉంటోంది. ఏమీ మారట్లేదని గోయెంకా తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. హృదయం ముక్కలైన ఎమోజీని జత చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట చర్చకు దారితీసింది. దీనిపై పలువురు నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. ఇది చాలా దురదృష్టకర ఘటన. నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలి.



అయితే, అంతకంటే ముందు సామాన్యులు కూడా బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కొందరు రాసుకొచ్చారు. సామాన్యుల భద్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని మరికొందరు అభిప్రాయపడ్డారు. బెంగళూరు తొక్కిసలాటలో మొత్తం 11 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత బెంగళూరు జట్టు ఐపీఎల్ కప్‌ను సొంతం చేసుకోవడంతో చిన్నస్వామి స్టేడియానికి అభిమానులు పోటెత్తారు. అంచనాకు మించి జనం రావడంతో వారిని నియంత్రించడం పోలీసుల వల్ల కాలేదు. అదే సమయంలో వర్షం కురవడంతో తొక్కిసలాట మొదలై పలువురు మృత్యువాత పడినట్లు పోలీసులు తెలిపారు.

# ఉద్యోగులకు రెండు డీఏలు



మొదటిపేజీ తరువాయి..

ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి ములుగు జిల్లా ఇంచర్లలో 12 ఎకరాలు కేటాయించారు. డ్వాక్రా సంఘాల సంభ్యులకు ప్రమాద బీమా, లోన్ బీమా చెల్లింపుల కోసం 70 కోట్ల రూపాయలు విడుదల చేయాలని నిర్ణయించారు. గ్రామీణ రోడ్ల ఆధునీకరణకు చర్యలు తీసుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య ట్రస్టు ఏర్పాటు చేయడానికి నిర్ణయంతీసుకుంది ప్రతినలా రూ.100 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. స్వయం సహాయక బృందాల్లోని సభ్యులు చనిపోతే వారి కుటుంబాలకు నేరుగా ప్రభుత్వమే రూ.10 లక్షలు వెల్లించాలని నిర్ణయించింది. కొత్తగా 86.1కి.మీ. మేర మూడు మార్గాల్లో మెట్రో నిర్మాణాన్ని రూ.19579 కోట్లతో చేపట్టేందుకు ప్రభుత్వం ఆమోదించింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్రెడ్డి అధ్యక్షతన గురువారం సుమారు ఐదున్నర గంటల పాటు క్యాబినెట్ సమావేశం జరిగింది. స్వల్ప అస్వస్థత కారణంగా అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ ఈ సమావేశానికి హాజరు కాలేదు. మిగిలిన మంత్రులందరూ పాల్గొన్నారు. ఇందులో తీసుకున్న నిర్ణయాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, రెవెన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్కుమార్ సుల్తానియా విలేకరుల సమావేశంలో వెల్లడించారు. త్వరలో మరోసారి మంత్రివర్గం. సమావేశమవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది క్యాబినెట్లో మొత్తం 70 పైగా అంశాలపై చర్చించారు. "మంత్రి మండలి సమావేశంలో ఉద్యోగులకు అనుకూలంగా సుదీర్ఘంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నాం. ఉద్యోగులను సొంత బిడ్డలుగా పరిగణిస్తూ నిర్ణయం తీసుకున్నందుకు సీఎంకు మంత్రిమండలికి ధన్యవాదాలు ఉద్యోగుల సమస్యలపై నియమించిన క్యాబినెట్ సబ్జెకమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించి అందులోని అంశాలకు ఆమోదం తెలిపాం. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు కష్టపడుతున్న ఉద్యోగుల యోగక్షేమాల కోసం, అవసరాలు తీర్చేలా నిర్ణయాలు తీసుకున్నాం. డీఏ కోసం ఉద్యోగ సంఘాలు ఎదురుచూస్తున్నాయి. ఉద్యోగుల డిమాండ్లపై మే న ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ తన నివేదికను సమర్పించింది. ఉద్యోగులు ఇచ్చిన 57 డిమాండ్లను పరిశీలించిన మంత్రివర్గం.. అధికారుల కమిటీ నివేదిక ప్రకారం కొన్ని అంశాలను ఆమోదించింది. మరికొన్నింటిని పరిశీలనకు స్వీకరించింది. ప్రభుత్వ ఖజానాపై పడే ఆర్థిక భారాన్ని లెక్కలు కట్టి ప్రస్తుతానికి రెండు డిఏలు చెల్లించాలని నిర్ణయించాం. 2023 జనవరి 1 నుంచి బకాయి ఉన్న డిఏల్లో ఒక డిఏను వెంటనే చెల్లిస్తాం. అప్పటి నుంచి ఇకాయి ఉన్న ఎరియర్స్ ను 20 వాయిదాల్లో ఇస్తాం. మరో డీఏను ఆనెల్ల తర్వాత వెల్లించాలని క్యాబినెట్ నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం వారు నెలకు రూ.500 చొప్పున చందా చెల్లిస్తే.. దానికి సమాన వాటాను ప్రభుత్వం చెల్లించి.. ఆ మొత్తంతో ఆరోగ్య ట్రస్టును ఏర్పాటు చేస్తాం. ఈ ట్రస్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్ అధికారులు, ఉద్యోగులు సభ్యులుగా ఉంటారు. ఆరోగ్యపరమైన సమస్యలను ఈ ట్రస్టు ద్వారా పరిష్కరించే వెసులుబాటు కల్పిస్తాం, పెండింగ్ బిల్లుల బకాయిలు గత ప్రభుత్వం నుంచి మారు వారసత్వంగా వచ్చాయి. ఈ బిల్లులను ప్రాధాన్యక్రమంలో ప్రతి నెలా రూ.100 కోట్లకు తగ్గకుండా చెల్లిస్తాం. సచివాలయంలో ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల కోటా 12.5 శాతానికి ఉద్యోగుల మెడికల్ ఇన్వాలిడేషన్ కమిటీ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఇక నుంచి పదవీ నిరమణ చేసిన ఉద్యోగులను తిరిగి తీసుకోకూడదన్న ప్రతిపాదనకు మంత్రిమండలి అంగీకరించింది. గ్రామపంచాయతీల గ్రేడింగ్ ప్రకారం కార్యదర్శులకు గ్రేడింగ్ ఇవ్వనున్నాం. డీపీసీ రెగ్యులర్ నిర్వహించి, పదోన్నతులు వచ్చేలా నిర్ణయాలు చేశాం. ఎన్నికల సమయంలో బదిలీ అయిన ఉద్యోగులను వెనక్కు తీసుకురావడంతో పాటు కారుణ్య నియామకాలన్నీ వేగంగా పూర్తిచేస్తాం. కొత్తగా వర్జింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు మంత్రి మండలి నిర్ణయించింది. అంగన్వాడీలకు పదవీ విరమణ ప్రయోజనాలు వెంచేందుకు సానుకూలంగా నిర్ణయం తీసుకుంది వారి రిటైర్మెంట్ బెసిపిటీ)ను రూ.2 లక్షలకు పెంచాలని తీర్మానించింది. ఉద్యోగుల అద్దె వాహనాల బిల్లులు వెంటనే చెల్లించడంతో పాటు అద్దె పెంచే విషయమై సానుకూలంగా నిర్ణయం తీసుకున్నాం. జాయింట్ స్టేట్ కౌన్సిల్, అసోసియేషన్లను గుర్తించడానికి ప్రభుత్వం అంగీకరించింది. జీవో 817లో ఇంతా కొన్ని కేటగిరీలను చేర్చాలని నిర్ణయించింది. భద్రాద్రి కొత్తగూడెంలోని ఎర్ల్ ప్రెన్సెస్ యూనివర్సిటీకి మాజీ ప్రధాని మర్మోహన్సింగ్ పేరు పెట్టేయకు మంచి మండలి తీర్మానం చేసింది. స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రమాదవశాత్తు చనిపోతే, వారికి రూ.10 లక్షల బీమా ఇచ్చే కార్యక్రమం ఉండేవి. అరపై ఇన్యూరెన్స్ ద్వారా కాకుండా.... వారికి ప్రభుత్వమే నేరుగా రూ. 10 లక్షలు చెల్లించాలని నిర్ణయించాం. గత ఏడాది 365 మంది చనిపోయారు. వారికి రూ.38.5 కోట్ల నిధులు చెల్లించేందుకు మంత్రిమండలి ఆమోపించింది. ఈ విధానాన్ని భవిష్యత్తులోనూ కొనసాగిస్తాం. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు చాలా దుర్భర పరిస్థితుల్లో ఉన్నాయి. గతంలో పాలకులు వారి ప్రాంహౌస్లకు అనుకూలంగా రోడ్డు చేసుకున్నారు. మా ప్రభుత్వం ప్రతి గ్రామంలో రోడ్డు, గ్రామాల నుంచి మండల కేంద్రానికి బీటి రోడ్లు, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసల రోడ్డు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్డు నిర్మించనున్నాం. ఆర్ అండ్ బీ కింద 5100 8.మీ. పంచాయతీరాజ్ కింద 7,347 కి.మీ రోడ్డు మొదటి విడతలో హ్యామ్ విధానంలో నిర్మిస్తాం. ఈ రోడ్లు రెండున్నరేళ్లలో నిర్మించి 15 ఏళ్ల పాటు ఒకే ఏజెన్సీ నిర్వహణ చేపట్టేలా నిర్ణయం తీసుకున్నాం. రాజధానిని గ్రీన్ సిటీగా మార్చేందుకు మెట్రో రైలు మార్గాల విస్తరణ చేయనున్నాం. కార్జాన్-1 కింద ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూరర్ సిటీకె 30కి కి.మీ. కారిడార్-2 రీడ జూబ్లీ బస్ స్టేషన్ నుంచి మేనులు 24.5 కి. మీ. కారిడార్-కి కింద జూబ్లీ బస్టేషన్ నుంచి శామీర్పేటకు 22 కి.మీ. కలిపి మొత్తం రూ. 18578 కోట్లతో 86.1 %ఉ%. మీ మార్గానికి ఆమోదం తెలిపింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టేలా ప్రతిపాదన పంపించాలని నిర్ణయించాం. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేదర్లు కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తీసుకోవాలి. రాష్ట్రంలో సన్నధాన్యం పండించే రైతులను ప్రోత్సహించాలని మండ్రివర్గం నిర్ణయించింది. సన్నాల బోనస్ ను కొనసాగించాలని తీర్మానించింది. సన్న వధ బిల్లులు గ్రీస్ లానెల్ ద్వారా చెల్లించనున్నాం. ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలో అయిల్పామ్ ఫ్యాక్టరీకి 12 ఎకరాలు రేటాయిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు- లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి -టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్‌జీ, ఎస్‌టీ-ఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు- మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపూర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ-కి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ- సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు- బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో అగ్రనేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.



## సౌదీలో గుండెపోటుతో బిఆర్ఎస్ కార్యకర్త మృతి

హైదరాబాద్,జూన్5(సాక్ష్యం): బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానని భరోసానిచ్చే కేటీఆర్, దేశం కాని దేశంలో గుండెపోటుతో మరణించిన కార్యకర్త మృతదేహాన్ని కుటుంబసభ్యుల చెంతకు చేర్చడంలో అండగా నిలిచారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకర్గంలోని హేమ్లానాయక్ తండాకు చెందిన విస్లావత్ బాబ్యకు బీఆర్ఎస్ పైనా, కేసీఆర్ పైనా అంతులేని అభిమానం. ఓవైపు గులాబీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూనే బతుకుదెరువు కోసం వ్యవసాయం చేసుకునేవారు. సాగుబడి కష్టంగా మారడంతో సొంతూర్లో ఉండలేక బతుకుదెరువు కోసం సంవత్సరం క్రితం సౌదీ అరేబియాకు వెళ్లారు. దురదృష్టవశాత్తు గత నెల 27 నాడు తీవ్రమైన గుండెపోటు- రావడంతో అక్కడే చనిపోయారు. సౌదీలో ఉండే కఠిన నిబంధనలతో మృతదేహాన్ని సొంతూరుకు రప్పించడంలో కుటుంబసభ్యులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో విస్లావత్ బాబ్యను కడసారైనా చూసుకోలేమంటూ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఈ విషయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలియజేశారు. భారత విదేశాంగ అధికారులతో మాట్లాడి మృతదేహాన్ని ఇండియాకు రప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు వారికి అవసరమైన సమాచారాన్ని దౌత్యకార్యలయానికి అందించారు. ఇంతేకాదు తాను విదేశీ పర్యటనలో ఉన్నా కూడా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. కేటీఆర్ చొరవతో విస్లావత్ బాబ్య మృతదేహం రాత్రి స్వగ్రామానికి చేరడంతో గురువారం కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. చివరి చూపు నోచుకుంటామో లేదో అని ఆందోళన ఉన్న తమకు అండగా నిలిచిన కేటీఆర్, అంజయ్య యాదవ్‌లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాం

మొదటిపేజీ తరువాయి..

దశాబ్ద కాలంగా సాగిన పాలనలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలియచేశారు. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయంసమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశిరచుకొని.. వాటిని సాధించేందుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

## ఫీజులుకట్టనందుకు ఇంత దాష్టికమా!?

మొదటిపేజీ తరువాయి..

నేర్పించాలని తెలిపింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వ్యవహరించిన తీరుపై దిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం వ్యక్తం చేసింది. డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదని పేర్కొంది. ద్వారకాలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం 30మందికి పైగా విద్యార్థుల పట్ల దారుణంగా ప్రవర్తించింది. వారి తల్లిదండ్రులు సమయానికి ఫీజు చెల్లించడంలో విఫలమయ్యారనే కారణంతో బహిరంగంగా వారిని అవమానించింది. విద్యార్థులను స్కూల్ జాబితాలో నుంచి తొలగించింది. వారిని స్కూల్‌కి రాకుండా చేసింది. అందుకోసం సిబ్బందిని కూడా నియమించింది. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. పాఠశాల యజమాన్య చర్యపై అసహనం వ్యక్తం చేసింది. కేవలం డబ్బు కోసం విద్యార్థుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం సరికాదు. ఫీజు కోసం వారిని బలవంతం చేయడం, బెదిరించడం ఆమోదయోగ్యం కాదు. అలా చేయడం ద్వారా విద్యార్థిని మానసికంగా వేధించడమే అవుతుంది. పాఠశాలలు వాణిజ్య సంస్థల్లా ప్రవర్తించకూడదు. విద్యార్థులను లోనికి రానివ్వకుండా చేయడం విద్యా సంస్థల ప్రాథమిక ధర్మానికి విరుద్ధం అని వ్యాఖ్యానించింది. డబ్బు అర్జించడమే లక్ష్యంగా పాఠశాలలు నెలకొల్పలేదు. విద్యార్థులకు చదువుతో పాటు విలువలు కూడా నేర్పించడం దాని ప్రధాన విధి. పాఠశాలలకు ఫీజుల చెల్లింపునకు సంబంధించి కోర్టు జారీ చేసిన ఆదేశాలు తల్లిదండ్రులు తప్పక పాటించాల్సి ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

మొదటిపేజీ తరువాయి..

ఉన్నట్టు సమాచారం. మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు భారాస నేతలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకుని గోపీనాథ్ ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం మాగంటి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు- సమాచారం. ఏఐజీ ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులిటెన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రి పాలయ్యారని తెలియటంతో మాజీ మంత్రి హరీష్ రావుతోపాటు- పలువురు బీఆర్ఎస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిపై హరీష్ రావు స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యే మాగంటి ఐసీయూలో ఉన్నారు. ఆయనకు చికిత్స కొనసాగుతోందని తెలిపారు.



# ప్రకృతిని కాపాడుకుంటేనే మనుగడ

## అదే మనలను కాపాడుతుంది
## పర్యావరణ పరిరక్షణకు ముందుకు రావాలి
## సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

హైదరాబాద్,జూన్5(సాక్ష్యం): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కార్యాలయం తరపున ఒక ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. ప్రకృతిని మనం కాపాడితే, అదే మనల్ని కాపాడుతుందని సీఎం స్పష్టంగా తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ ప్లాస్టిక్ కాలుష్య



నియంత్రణగా ఉన్న నేపథ్యంలో, ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించే దిశగా కృషి చేయాలని, దానికి సంబంధించి ప్రతిజ్ఞ చేయాలని సీఎం కోరారు. సహజ వనరుల సంరక్షణకు ప్రతిసారీ ప్రభుత్వం కట్టు-బడి ఉంటుందని, రాబోయే తరాల కోసం ఈ వనరులను నిలుపుదల చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా ఓ ప్రకటనను విడుదల చేశారు. చెట్లను పెంచాలి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. మన ఆరోగ్యం కోసం కాదు, మన భవిష్యత్ తరాల భద్రత కోసమూ పర్యావరణాన్ని కాపాడాలని అంటూ ఆమె పిలుపునిచ్చారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న వేళ, రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా వన మహోత్సవం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గత ఏడాది అనుభవాల నేపథ్యంలో, ఈసారి మరింత విస్తృతంగా చెట్ల నాటే కార్యక్రమాలను చేపట్టేందుకు మంత్రి సురేఖ అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.

# తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు


- స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి
- ఆర్సీబి జట్టుకు సన్మానంపై పలు ప్రశ్నలు
- బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ
- తొక్కిసలాట ఘనటపై పోలీసుల కేసు నమోదు
- దర్యాప్తును సిఐడికి అప్పగించిన ప్రభుత్వం
- ఘటనపై మెజిస్ట్రీరియల్ విచారణకు ఆదేశం

బెంగళూరు,జూన్5(సాక్ష్యం): చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. మంగళవారం స్టేటస్ రిపోర్టును పరిశీలన చేస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. తొక్కిస్లాట ఘటనపై బెంగళూరు హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఘటనపై ప్రభుత్వానికి సంబంధించి వివరాలను అడ్వొకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. రెండున్నర లక్షల మంది స్టేడియం వద్ద చేరుకున్నారని.. తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందారని.. 56 మంది గాయాలు, 15 మంది డిశ్చార్జ్ అయ్యారని కోర్టుకు తెలిపారు. భద్రతాపరంగా అన్ని పటిష్టమైన చర్యలు చేపట్టామని ఏజే కోర్టుకు వివరించారు. ఇంతటి భారీ స్థాయి కార్యక్రమాలు జరుగుతుంటే ఎందుకు భద్రతాపరమైన చర్యలు తీసుకోలేదని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని కానీ ఊహించని విధంగా ఘటన జరిగిందని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. తొక్కిసలాట జరిగిన సమయంలో అంబులెన్స్ లో ఉన్నాయా? అని సీజే ప్రశ్నించారు. స్టేడియం వెలుపలే అంబులెన్స్‌లు ఉన్నాయని.. అయితే లెక్కకు మించి గాయపడిన వారు ఉండటంతోనే కాస్త సమస్య వచ్చిందని ఏజే సమాధానమిచ్చారు. మెజిస్టేరియల్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని... 15 రోజుల్లోనే ఘటనపై నివేదికను కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. స్టేడియంలోని 21 గేట్లు- తెరిచారా? అని కోర్టు ప్రశ్నించింది. మొత్తం గేట్లు- తెరిచామని అసలు ఎందుకు తొక్కిసలాట జరిగిందో విచారిస్తున్నామని అడ్వొకేట్ జనరల్ పేర్కొన్నారు.... ఇప్పటికే నిర్వాహకులకు నోటీ-సులు జారీ చేశామని స్పష్టం చేశారు. ప్రతి విచారణను పూర్తిస్థాయిలో వీడియో రికార్డింగ్ చేసి కోర్టులో ప్రవేశపెడతామని చెప్పారు. ఈ సందర్భంగా కోర్టులోని న్యాయవాది అడ్వొకేట్ జనరల్‌కు నాలుగు సూటి ప్రశ్నలు వేశారు. జరిగిన ఘటనలోని వాస్తవాలను కప్పిపుచ్చాలని చూస్తున్నారని... నాలుగు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. క్రికెటర్లకు సన్మానం



చేయాలని నిర్ణయించింది ఎవరు? ఆర్సీబీ నా లేక కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నా... లేక రాష్ట్ర ప్రభుత్వామా...? రాష్ట్రం కోసం ఆడిన ఆటగాళ్లను సన్మానించడానికి రాష్ట్రానికి ఉన్న అర్హత ఏంటి? ఎందుకు అలా చేయాలని అనుకున్నారు? విధాన సౌధ, చిన్న స్వామి స్టేడియంలో రెండు చోట్ల కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అవసరమేంటి? రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భద్రతా పరమైన చర్యలు ఏంటి? ఈ ప్రశ్నలకు అడ్వకేట్ జనరల్ సమాధానాలు చెప్పాలని లాయర్ కోరారు. విచారణ అనంతరం వెల్లడిస్తామని సమాధానం చెప్పారు. ఈ ఘటనపై సమాచార హక్కు కార్యకర్త స్నేహమయి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై కబ్బన్ పార్క్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆర్సీబీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్-టైన్‌మెంట్ నెట్‌వర్క్స్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ సహా తొక్కిసలాటతో సంబంధం ఉన్న పలువురిపై కేసు నమోదు చేసినట్లు- పోలీసులు వెల్లడించారు. నేరపూరిత నిర్లక్ష్యం కేసులో ఈ సంస్థలను నిందితులుగా పేర్కొని ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. మరోవైపు, ఈ కేసు దర్యాప్తును సీఐడీకి బదిలీ చేస్తున్నట్లు కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు కోర్టుకు ఇచ్చిన స్టేటస్ రిపోర్టులో ఈ విషయాన్ని ప్రభుత్వం పేర్కొంది. సీఐడీకి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఈ కేసును దర్యాప్తు చేస్తుందని తెలిపింది. తదుపరి దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు- చేయాలన్న ఆదేశాలతో పాటు ఎఫ్ఐఆర్ కాపీని సీఐడీకి అప్పగించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఈ విషాద ఘటనపై మెజిస్ట్రీరియల్ విచారణ జరుపుతున్నట్లు- ప్రభుత్వం ప్రకటించింది. తొక్కిసలాటకు కారణాలేంటి? తలెత్తిన లోపాలు, జవాబుదారీతనం వంటి అంశాలను పరిశీలించేందుకు డిప్యూటీ- కమిషనర్, బెంగళూరు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ 15 రోజుల్లోగా విచారణ చేస్తారని ప్రభుత్వం తెలిపింది. స్టేడియం వద్ద 2.5లక్షల మంది ప్రజలు గుమిగూడారని, బెంగళూరు నగర పోలీసుల నుంచి 1380 మంది సిబ్బంది, 13 కేఎస్ఆర్పీ ప్లాటూన్లు ని మోహరించి విస్తృత ఏర్పాట్లు- చేసినట్లు- ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. కానీ, జనం భారీగా తరలిరావడంతో పలు గేట్ల వద్ద తొక్కిసలాట జరిగి 11మంది మృతిచెందగా.. 56మంది గాయపడ్డారని తెలిపింది.క్షతగాత్రుల్లో 50మంది అవుట్ పేషెంట్లుగా చికిత్స పొందగా, మరో ఆరుగురికి ఇంకా చికిత్స కొనసాగుతున్నట్లు- పేర్కొంది. స్టేడియం వద్ద పోలీస్ సిబ్బందితో పాటు- మూడు అగ్నిమాపక వాహనాలు, రెండు అంబులెన్స్‌లు, రెండు డి-శ్వాట్ యూనిట్లు-, ఒక నీటి ట్యాంకర్, కమాండ్ కంట్రోల్ వాహనం మోహరించినట్లు ప్రభుత్వం తెలిపింది. మృతుల కుటు-ంబాలకు రూ.10లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం క్షతగాత్రులకు వైద్య ఖర్చులన్నింటినీ భరించినట్లు తెలిపింది. అలాగే, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ సైతం మృతులకు రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇస్తామని హామీ ఇచ్చింది.

# తెలంగాణలో హ్యుందాయ్ భారీ పెట్టుబడులు



మొదటిపేజీ తరువాయి..

భావించగా, తాజాగా నిమ్జ్‌లో టెస్టింగ్ కార్ల తయారీ పరిశ్రమను కూడా ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. ఈ విషయాలను పరిశ్రమ వర్గాలు తెలుపుతున్నాయి. ఈ కంపెనీ రావడం వల్ల సుమారు 4,200 మంది స్థానిక యువతకు ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అలాగే కంపెనీ ప్రతినిధులు ఈనెలలోనే రాష్ట్రానికి రానున్నట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి తమ కంపెనీ తెలంగాణలో ప్రారంభించనున్న ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న ఆ సంస్థకు చెందిన ఇంజినీరింగ్ కేంద్రం పునరుద్ధరణ, విస్తరణ, ఆధునీకరణ ద్వారా హెచ్ ఎంఐఈ భారత్ సహా ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మరింత మందికి ఉపాధిని కూడా కల్పించనుంది. గతేడాది ఆగస్టులో దక్షిణ కొరియాలో రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహా ఉన్నతాధికారుల బృందం పర్యటించింది. పర్యటన సందర్భంగా సియోల్ లో హ్యుందాయ్ మోటార్ కంపెనీ అధికారులతో ఆ బృందం సమావేశమయింది. గతంలోనే నిమ్జ్‌లో సుమారు రూ.3 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు హ్యుందాయ్ సంస్థ ముందుకు వచ్చింది.ఇప్పుడు మళ్లీ సీఎం రేవంత్ చొరవతో మరో రూ.5,528 కోట్ల పెట్టుబడులను పెట్టడానికి ఆ సంస్థ ప్రతినిధులు సిద్ధంగా ఉన్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర పెట్టుబడుల ప్రచార మంత్రివర్గ ఉపసంఘం ఇటీవల సమావేశమై కంపెనీ స్థాపనకు అనుకూలంగా పచ్చజెండా సైతం ఊపింది. ఈ పరిశ్రమలో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్, ప్రోటో టైపింగ్ సిస్టమ్, పైలట్ టెస్ట్ ట్రాక్‌లు ఉండనున్నాయి.

## హైదరాబాద్‌లో రఫేల్ ప్రధాన భాగాల తయారీ!

మొదటిపేజీ తరువాయి..

దోహదపడనుంది. 2028 ఆర్థిక సంవత్సరం నాటికి ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాలను ఉత్పత్తి చేసే లక్ష్యంతో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంస్థ ఏర్పాట్లు చేయనుంది.నెలకు 2 ఫ్యూజ్‌లేజ్‌లు ఉమ్మడి సంస్థ అందించనుంది.భారత్‌లో తమ ఉత్పత్తిని బలోపేతం చేయడంలో ఇది నిర్ణయాత్మక అడుగని డసో ఏవియేషన్ ఛైర్మన్ అండ్ సీఈవో ఎరిక్ ట్రాపియర్ తెలిపారు. భారత రక్షణ రంగంలో తమ సేవలను విస్తరిస్తున్నందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం రఫేల్ విస్తరణకు మరింత దోహదం చేస్తుందని, అంతేకాకుండా నాణ్యమైన సేవలు అందిస్తూ సైనిక అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.భారత





రక్షణ రంగ చరిత్రలో ఈ ఒప్పందం ఓ మైలురాయిగా నిలుస్తుందని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెట్ సీఎండీ సుకరన్ సింగ్ తెలిపారు. డసో ఏవియేషన్ సంస్థతో చేసుకున్న ఈ ఒప్పందం టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సామర్థ్యాలను గుర్తు చేస్తుందని అన్నారు. భారతదేశ వైమానిక వ్యవస్థ అభివృద్ధి, పురోగతిని ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందని అన్నారు. ఇప్పటికే టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఎయిర్ బస్, బోయింగ్ కంపెనీల విడి భాగాలు తయారు చేస్తోంది. మరోవైపు యుద్ధ విమానాల తయారీ దిశగా హైదరాబాద్ పరిశ్రమలు ముందడుగు వేశాయి. తేజస్ మార్క్-1ఏలో 5 భాగాలు ఉంటే అందులో మధ్య భాగాన్ని హైదరాబాద్ నగరంలోని వెమ్ టెక్నాలజీస్ డెవలప్ చేసింది. ప్రస్తుతం మరింత అధునాతన తేజస్ మార్క్-1ఏ కి మధ్య భాగాన్ని సిద్ధం చేశారు. మొదటి ఉత్పత్తిని మే 30న హెచ్ఏఎల్‌కు అందజేశారు.

## నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభోత్సవం వరకు జరిగిన అన్ని అంశాలపై ప్రశ్నల వర్షం కురుపించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతలోపాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ శుక్రవారం నుంచి రాజకీయ ప్రతినిధులను విచారించనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-(ఎన్‌డిఎస్ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది.

# ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక ఆందోళన

## 57మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు
## 12మంది అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

జోగులాంబ గద్వాల,జూన్5(సాక్ష్యం): గద్వాల జిల్లా రాజోలి మండలం, పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో 35 ఎకరాల్లో గాయత్రి ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళన కేసులో 57 మంది రైతులపై కేసులు నమోదు చేశారు. అందులో 12 మంది రైతులను గురువారం రిమాండ్‌కు తరలించగా 40 మంది రైతులు పరారీలో ఉన్నారని, 5 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం దగ్గర 12 గ్రామాల రైతులు కంపెనీ నిర్మాణం చేపట్టే ప్రదేశంలో భారీ వాహనాలను, యంత్ర సామాగ్రిని, కూలీల పూరి గుడిసెలు, కంటైనర్లను తగులబెట్టి సుమారు రూ 40 లక్షల ఆస్తిని నష్టపరిచినట్లు- యజమాని మంజునాథ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికి 57 మందిపై కేసు నమోదు చేయగా 12 మందిని గురువారం అరెస్ట్ చేసి గద్వాల కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించారు.తెలంగాణ రాష్ట్రంలో నేటికి ఆంధ్ర పెత్తనం ఇంకా పోలేదనడానికి ఈ సంఘటనే నిదర్శనమని, పచ్చని పొలాలో చిత్తూరు జిల్లా మదనపల్లి టౌన్‌కు చెందిన కంపెనీ నిర్వాహకుడు మంజునాథ్ ఇథనాల్ కంపెనీ తెచ్చిన మంట 12 మంది గ్రామాల రైతులు పిల్ల, జల్ల, గూడు విడిసిన పక్షులా బతుకులు ఛిద్రమయ్యాయి. ఈ దుస్థితికి తెచ్చిన యజమానిపై గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. ఇథనాల్ కంపెనీ వద్దని పలుసార్లు జిల్లా కలెక్టర్‌కు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా మాపై, మా 12 గ్రామాల రైతులపై చిత్తశుద్ధి లేకుండా కంపెనీకి వత్తాసు పలికే అధికారులు, నాయకులపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ సంఘటనలో 40 మంది రైతులపై కేసులు నమోదు కాగా గురువారం గద్వాల కోర్టులో హాజరు పరచి 12 మంది చిన్న ధన్వాడ, పెద్ద ధన్వాడ గ్రామాలకు చెందిన జయరాం రెడ్డి, రెహమాన్, నాగరాజు, కురువ చెన్నయ్య, డీలర్ నాగరాజు, నరసింహ, కురువ నారాయణ, కురువ శివన్న, కొంకల నరసింహ, కెఎంఎస్ శ్రావణ్, వీరన్న, రాజేంద్ర ప్రసాద్ అ నే రైతులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.



## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

హైదరాబాద్,జూన్5(సాక్ష్యం): త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మధన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. ÷లంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు.మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు.1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని అన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు.


**బహిరంగ ప్రకటన**

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా న్యాయపరమైన అభిప్రాయము కొరకు **శ్రీ బెల్లాపురం శ్రీధర్ రెడ్డి S/o. బెల్లాపురం శ్రీనివాస్ రెడ్డి గారు,** సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి మండలము మరియు మున్సిపాలిటి, సంగారెడ్డి టౌన్ లో గల సర్వే నెంబరు. 182/A లోని ప్లాట్ నెంబరు 8పై నిర్మించిన ఇంటి నెంబరు 6-6-136, మొత్తము విస్తీర్ణము 244.4 చదరపు గజములలో, మరియు ఇట్టి ఇంటి యొక్క విస్తీర్ణం 2199 చదరపు అడుగులు, వారికి గిఫ్ట్ డీడ్ దస్తావేజు నెం. 3076/2025, తేది: 21.04.2025, రిజిస్టర్ కార్యాలయం సంగారెడ్డి లో రిజిస్టర్ అయిన దస్తావేజు ద్వారా సంక్రమించినది, ఇట్టి ఆస్తిని వారు SMFG India Home Finance Company Limited, కుకట్ పల్లి శాఖ నందు కుదవ పెట్టి అప్పు పొందుటకు దరఖాస్తు చేసుకుని యున్నారు, వారు దాఖలు చేయబడిన డాక్యుమెంట్లలో (1) 12.03.1980 తేదీతో కలిగిన విక్రయ దస్తావేజు, డాక్యుమెంట్ నెం.383/1980, (వ్రాయించి యిచ్చినవారు: **శ్రీ జట్టి నాగేశ్వర్ రావు,** వ్రాయించుకున్నవారు: **బెల్లాపురం నాగమణి**), రిజిస్టర్డ్ ఆఫీస్ సంగారెడ్డి లో రిజిస్టర్ అయిన లింకు డాక్యుమెంట్లు యొక్క సర్టిఫైడ్ కాపి ఉన్నది. విచారణలో ఒరిజినల్ కనిపించుట లేదని తెలియవచ్చినది. కావున ఇట్టి డాక్యువెంట్ అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి /వ్యక్తులతో వ్యవహరించరాదని సామాన్య ప్రజలు ఇందుమూలముగా హెచ్చరించబడి యున్నారు. ఎవరైన వ్యక్తి/ వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యువెంట్ ఏ విధమైన వ్యవహారము నిర్వహించిననూ వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.

సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లెయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 దినముల లోపుగా దిగువ సంతకం దారుకు తెలియ చేయవలెను, లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లెయిమూ పరిశీలించబడదు.

మేరెడ్డి నర్సింహ్మారెడ్డి, ప్యానల్ అడ్వకేట్
**SMFG India Home Finance Company Limited**
**ఇంటి నం. 11-13-194/1/4,**
**ప్లాట్ నం. 5, రోడ్ నం. 3,**
**గ్రీన్‌హిల్స్ కాలనీ, కొత్తపేట,**
**రంగారెడ్డి జిల్లా - 500 035.**
**ఫోన్ నం. 63014 26732%**

**CHANGE OF NAME**

I, KASHISH RAMRAKHYANI W/o. Prithviraj Ramrakhyani, R/o. 10-2-401/403, 4th Floor Tirumala classic Apartments, West Marredpally, Secunderabad, Nehrunagar - 500026, Telangana. Before marriage my name was KASHISH SUNIL LULLA Which is mentioned in my passport. Both names referred to same person i.e. my self. Have changed my name to KASHISH RAMRAKHYANI for all purposes.

**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (CIN: L65110GJ1993PLC020769)**
**స్ట్రక్చర్డ్ అసెట్స్ గ్రూప్,** కార్పొరేట్ ఆఫీస్, "యాక్సిస్ హౌస్", సి-2, 7వ అంతస్తు, వాడియా ఇంటర్నేషనల్ సెంటర్, పాండురంగ్ బుధ్కర్ మార్గ్, వర్లి, ముంబై - 400025.
మొబైల్:.- +91-9776685888, www.axisbank.com
**రిజిస్టర్డ్ ఆఫీస్:** "త్రిశూల్", 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ ఎదురుగా, లా గార్డెన్ దగ్గర, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006

**చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 (2) నిబంధనతో చదవబడినఅండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002కింద చరాస్తులు/ఆస్తి అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.

ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత గ్యారంటర్(లు)/తనఖాదారు(లు)/యజమాని(లు)లకు అంటే **శ్రీ చావ సురేష్ బాబు, శ్రీమతి పి.చంద్రకళ, శ్రీ. విజేందర్ రెడ్డి, జి. హరిహర రావు, ఎస్. సురేంద్ర, ఎస్. పాపయ్య, రవి కైలాస్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్, గ్రాండ్యూర్ పవర్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, బడావో హైడ్రో పవర్ ప్రైవేట్ లిమిటెడ్, పారా హైడ్రో పవర్ ప్రైవేట్ లిమిటెడ్, రెబ్బీ హైడ్రో పవర్ ప్రైవేట్ లిమిటెడ్, కోస్టల్ ట్రాన్స్‌నేషనల్ వెంచర్ లిమిటెడ్ మరియు M/s. కోస్టల్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్** క్రింద వివరించిన చరాస్తులు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ అంటే సెక్యూర్డ్ క్రెడిటర్ కు హైపోథికేటెడ్/ చార్జ్ చేయడం జరిగింది. దీనిని **26.06.2025**న **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** మరియు **"నో రికోర్స్ బేస్"** వాటిపై విక్రయించబడతాయి. **రూ. 650,96,55,537/- (రూపాయలు ఆరు వందల యాభై కోట్ల తొంభై ఆరు లక్షల యాభై ఐదు వేల ఐదు వందల ముప్పై ఏడు మాత్రమే) 07.09.2018 నాటికి** రికవరీకి మరియు **08.09.2018 నుండి** యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ కు చెల్లించాల్సిన కాంట్రాక్టు రేటు ప్రకారం అంటే పైన పేర్కొన్న రుణగ్రహీత/ గ్యారెంటర్(లు)/ తనఖాదారు(లు)/యజమాని(లు) నుండి సెక్యూర్డ్ క్రెడిటర్ కు చెల్లించాల్సిన కాంట్రాక్టు రేటు ప్రకారం అమ్మడం జరుగుతుంది. రిజర్వ్ ధర ఇలా ఉంటుంది:

| క్ర. సం. | ప్రాపర్టీ వివరాలు | | రిజర్వ్ ధర | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి) |
|---|---|---|---|---|
| 1 | **రెండు టన్నెల్ బోరింగ్ యంత్రాల సంఖ్య (2 TBMలు) BMRCL పీన్యా డిపో, పీన్యా, బెంగళూరులో-560058, కర్ణాటకలో ఉంచబడింది.** సైట్ యొక్క Google కోఆర్డినేట్స్: Latitude: 13.040859 North, Longitude: 77.535964 East. | | రూ. 9,00,00,000 /- (రూపాయలు తొమ్మిది కోట్లు మాత్రమే) | రూ. 90,00,000 /- (రూపాయలు తొంభై లక్షలు మాత్రమే) |
| 2 | **బిడ్ మరియు EMD సమర్పించడానికి చివరి తేదీ** | 'యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్' పేరుతో ముంబైలో చెల్లించదగిన డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్, **25.06.2025**న సాయంత్రం 5.00 గంటలలోపు ఈ క్రింది చిరునామాకు సమర్పించాలి:- శ్రీ శాశ్వత చక్రవర్తి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 7వ అంతస్తు, "యాక్సిస్ హౌస్", వాడియా ఇంటర్నేషనల్ సెంటర్, పాండురంగ్ బుధ్కర్ మార్గ్, వర్లి, ముంబై - 400 025. **మొబైల్: +91 9776685888** | | |
| 3 | **ఆస్తి తనిఖీ** | అధీకృత అధికారి ముందస్తు అనుమతితో **20.06.2025**న మధ్యాహ్నం 12.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు. | | |
| 4 | **ఇ-వేలం తేదీ మరియు సమయం** | **26.06.2025,** సాయంత్రం 4.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు. చివరి ఐదు నిమిషాల్లో బిడ్‌లు దాఖలు చేసిన సందర్భంలో ఇ-వేలం తేదీ మరియు సమయం ఒక్కొక్కరికీ ఐదు నిమిషాల ఆటో-ఎక్స్‌టెన్షన్‌తో | | |

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.axisbank.com/auction-notices మరియు/లేదా https://axisbank.auctiontiger.net లో అందించిన లింక్‌ను చూడండి.

**తేది : 06-06-2025,**
ప్రదేశం- ముంబై

**సం/- అధీకృత అధికారి,**
**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ కాంటాక్ట్ నం-9776685888**

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపల్ పెద్ది నరేందర్

చిట్యాల జూన్ 05( సాక్ష్యం న్యూస్):
సహజ వనరులను కాపాడడం కోసం పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామంలో ప్లాస్టిక్ వాడకం





వల్ల కలిగే నష్టాలపై చిరు వ్యాపారులకు, వినియోగదారులకు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాలలో వస్తువుల పంపిణీకి ప్లాస్టిక్ కవర్లను వాడకుండా నిషేధించాలని సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోకపోతే గాలి, నీరు లాంటి సహజ వనరులకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ఒక అవసరమైన పని అని, ఇది మన భూమి మరియు భవిష్యత్ తరాల కోసం చాలా ముఖ్యమని అన్నారు. మనం పర్యావరణాన్ని కాపాడు కోక పోతే, మన ఆరోగ్యం, జీవనం ప్రమాదంలో పడిపోతాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం విరివిగా మొక్కలను నాటడం, కాలుష్య కారకాలైన వాటి వాడకాన్ని నిషేధించడం లాంటి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా నరేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పెద్ది పద్మ, నమ్ముల ఆనందకుమార్, షమీం ఉన్నిసా బేగం, ఎస్ జ్యోతి, కె మౌనిక, జుబీదా, పి రమాదేవి, మాధవి, ఆసియా, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బండారు చంద్రశేఖర్ పుట్టిన రోజు వేడుకలు

చిట్యాల జూన్ 05(సాక్ష్యం న్యూస్):
నల్గొండ జిల్లా నార్కట్ పల్లి పట్టణానికి చెందిన తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా నకిరేకల్ నియోజకవర్గ కార్యదర్శి బండారు చంద్రశేఖర్



జన్మదినం సందర్భంగా శాలువా తో సన్మానించి గజమాల వేసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు కొల్లోజు శ్రీకాంత్, టియుడబ్ల్యూజే హెచ్-143 జిల్లా కార్యదర్శి చిరబోయిన మల్లేష్ యాదవ్, టిఈఎంజేయు ఉపాధ్యక్షుడు మారగొని శ్రవణ్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిఆర్ ఫౌండేషన్ లో మొక్కలు నాటడం జరిగింది

శేరిలింగంపల్లి, సాక్ష్యం
ఈ భూమి మీద నివసించే ప్రతి జీవికి మొక్కలే జీవనాధారం అని,మొక్కే శ్రీ రామ రక్షా అని,పర్యవరణాన్ని కాపాడుతే అది మనల్ని కాపాడుతుందని ,పర్యావరణ సమతుల్యత లోపిస్తే ఈ భూమి మీద జీవి మనుగడకే ప్రశ్నార్థకమని ,కావున మొక్కల పెంపకం అనేది చాల మంచి కార్యక్రమం అని,మొక్కలతో పుట్టుకతోనే మనం అనుబంధాన్ని కలిగి ఉన్నామని. మొక్కలను నాటి వాటిని వదిలివేయకుండా వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకొని తల్లి పిల్లను పెంచి పోషించినట్టు మొక్కను వట వృక్షంలాగా పెంచి పోషించాలని హోంగార్డ్ అశోక్ తెలియచేసారు. అదేవిధంగా మొక్కలను వృక్షాలుగా ఎదిగే వరకు శ్రద్ధ చూపించడం ఎంతైనా అవసరమని .ప్రతీ ఒక్కరు మొక్కల ఆవశ్యకతను తెలుసుకొని మొక్కలను పెంచడంలో శ్రద్ధ చూపించాలని కోరారు. ఈ విధంగా మనల్ని మనం రక్షించుకోవడమే కాకుండా భావి తరాలకు బాటలు వేసిన వారమవుతామని అన్నారు అదేవిధంగా చిన్న పిల్లలను పెంచినట్లు మొక్కలను కూడా జాగ్రత్తగా కాపాడాలని చెప్పడం జరిగినది .అదేవిధంగా మన ఇంటి ఆవరణలో వినాయకచవితి పండుగకు అవసరమయ్యే పత్రాలు గల మొక్కలను ,పండ్ల మొక్కలను పెంచాలని ,ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతను ఏర్పరచుకొని వర్షపు నీటిని ఒడిసిపట్టుకోవాలని సైబరాబాద్ హోంగార్డ్ అశోక్ తెలిపారు



# అర్హులైన నిరుపేదలందరికీ ఇల్లు వచ్చేలా కృషి

**నిరుపేదలు అందరికీ ఇండ్లు ఇచ్చే బాధ్యత నాదే..**

**ఇల్లు రానివారు ఎట్టి పరిస్థితిలో బాధపడొద్దని, భయపడవద్దని, అధైర్య పడొద్దు**

**మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

నల్గొండ జూన్ 05(సాక్ష్యం న్యూస్):
అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూసే బాధ్యత తనదని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు



కార్యాలయం వద్ద నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలో కనీసం పది వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు కావాలని, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానని, నిరుపేదలు అందరికీ ఇండ్లు ఇచ్చే బాధ్యత తనదని తెలిపారు. ఇల్లు రానివారు ఎట్టి పరిస్థితిలో బాధపడొద్దని, భయపడవద్దని, అధైర్య పడకూడదని తెలిపారు. మొదటి విడతన అర్హులైన నిరుపేదలకు 3500 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుండగా, తక్కినవారందరికీ రెండవ విడతలో ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇల్లు అనేది ఆత్మ గౌరవం అని, ఇంటితోనే మహిళకు అందం వస్తుందని, గత పది సంవత్సరాలలో ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇల్లు కట్టిన పాపాన లేదన్నారు. అర్హులు ఏ ఒక్కరు ఇందిరమ్మ ఇళ్లు లేకుండా ఉండరాదని, అదే సమయంలో ఎట్టి పరిస్థితుల్లో అనర్హులకు ఇల్లు రాకూడదని, ఈ బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. కొంత మంది నిరుపేదలు ఇదివరకే



బేస్మెంట్ నిర్మించుకున్నారని, అలాంటి వారికి సైతం ఇల్లు ఇచ్చే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఇళ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకంగా ఉండాలని, ప్రభుత్వం ఇంటి కోసం మంజూరు చేస్తున్న 5 లక్షల రూపాయలు సరిపోవని, ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నల్గొండ జిల్లాలోని అన్ని సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నందున డిస్కౌంట్ పై సిమెంట్ ఇచ్చే విధంగా లబ్ధిదారులకు మేలు జరిగేలా మాట్లాడతానని తెలిపారు. తాను నిరంతరం ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. నిరుపేద కుటుంబాల అందరికీ సొంతింటి కళ నెరవేరే వరకూ తను పోరాడుతానని తెలిపారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సంవత్సరాల తరబడి పూరి గుడిసెలో నివసిస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం సంతోషమని అన్నారు. నియోజకవర్గంలో సుమారు పది వేల మంది వరకు నిరుపేదలు ఉన్నారని, వారందరికీ ఇల్లు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. మునుగోడు నియోజకవర్గం పూర్తిగా ఫ్లోరైడ్ ప్రాంతమని, సుమారు 1500 ఫీట్లు బోరూ వేసినా నీరు పడని పరిస్థితి ఉందని తెలిపారు. అర్హులకే అన్ని ప్రభుత్వ పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులపై ఉందని, అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా డిండి,ఎస్ఎల్బీసీ, బ్రాహ్మణ వెల్లంల సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే మునుగోడు సస్యశ్యామలం అవుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో మరోసారి పూర్తిగా పరిశీలించి అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇల్లు అనేది ఇల్లు మాత్రమే కాదని, ఆత్మ గౌరవం పెంచే కార్యక్రమం అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా తయారు చేశామని, ఇందుకుగాను 200 మంది లబ్ధిదారులకు ఒక గజటెడ్ అధికారిని నియమించి జాబితాను పరిశీలించి జిల్లాస్థాయిలో వచ్చిన జాబితాను 5% ర్యాండం పరిశీలన చేసి లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. మునుగోడు నియోజకవర్గం లో గురువారం 2100 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇళ్ల పట్టాలు పొందినవారు 30 రోజుల్లో ఇళ్ల నిర్మాణం ప్రారంభం చేయాలన్నారు. స్థానిక ఇసుక రీచుల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇసుకను ఉచితంగా ఇస్తామని,లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని, 600 చదరపు అడుగులకు పరిమితం కావాలని, ఇండ్లు పూర్తయ్యేలోపు 5 లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో వేస్తామని, లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్ల పై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. జిల్లా గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్ ఇందిరమ్మ ఇండ్ల నియమ నిబంధనలు, నిర్దేశాలు, బిల్లుల చెల్లింపు, తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు పొందిన చండూరు మండలం పుల్లెముల గ్రామానికి చెందిన దండు ప్రేమలత ,మరో లబ్దిదారు అబీద మాట్లాడుతూ పేదలకు ముఖ్యంగా, గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం సంతోషమని, ఇందుకు ప్రభుత్వానికి, శాసనసభ్యులకు రుణపడి ఉంటామని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,రెవిన్యూ. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం మునుగోడు నియోజకవర్గం పరిధిలోని మండలాల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు.



# ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి ప్లాస్టిక్ పై యుద్ధం చేద్దాం రండి

ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ భద్ర పిలుపు

హైదరాబాద్,జూన్ 05(సాక్ష్యం న్యూస్):
ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకోవడంలో భాగస్వామ్యం అవ్వాలని ప్రపంచ పర్యావరణ పరిరక్షణ సంస్థ అధ్యక్షులు డా" సీ హెచ్ భద్ర పిలుపునిచ్చారు. జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ అధ్యక్షులు డాక్టర్ భద్ర, కన్వీనర్ డాక్టర్ కస్తూరి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ బి.ఎస్ భార్గవ్ కుమార్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో గురువారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సంస్థ బృందం, పర్యావరణ ప్రేమికులు, కార్యకర్తలు పాల్గొని ఆయా ప్రదేశాలలో మొక్కలు నాటడం హర్షణీయమని భద్ర కొనియాడారు. 2025-26 వరకు భూగోళం నుంచి ప్లాసిక్ కు విముక్తి కల్పించేలా మనమందరం పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. ప్లాస్టిక్ వాడకంతో కాలుష్యం పెరిగిపోయి భూమి సారవంతం తగ్గిపోతుందన్నారు. దీనివలం అనేక రకాల కొత్త కొత్త వ్యాధులు, సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు చెప్పారు. రసాయనిక ఎరువులతో రైతు పండించే పంటలు నుంచి ప్రతిరోజూ మానవుడు తీసుకునే ఆహార పదార్థాలలో 2 నుంచి 4 గ్రాముల




మైక్రో ప్లాస్టిక్ కలుస్తుందని భద్ర తెలిపారు. తాగే మంచినీటి బాటిళ్లు, ఆహార పదార్థాలను ప్యాక్ చేయడానికి ఉపయోగించే మైక్రో ప్లాస్టిక్ లోపల వేడికి కరిగిపోయి ఆహారం కలుషితం అవుతుందని వివరించారు. ఈ ఆహారం తీసుకోవడం వలన దేశంలోని యువత, చిన్న పిల్లలు, మహిళలు ప్రతి ఒక్కరు క్యాన్సర్ భారిన పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైన భూమి మీద ఉన్న ప్లాస్టిక్ ను రీసైకిలింగ్ చేయడానికి ముందుకు రావాలన్నారు. ఇప్పటికే పర్యావరణ సంస్థ బృందం పాఠశాలలు, దేవాలయాలు అన్ని పబ్లిక్ ప్రదేశాలలో ప్లాస్టిక్ పైన ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని వెల్లడించారు. దానిలో పౌరులు బాధ్యతగా పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని భద్ర విజ్ఞప్తి చేశారు. "మరొక ఐదు లక్షల సంవత్సరాలకు కావలసిన ప్లాస్టిక్ వ్యర్థాలను, పదార్థాలను గత రెండు దశాబ్దాల కాలంలో అన్ని దేశాలు పరిధికి మించి విచ్చలవిడిగా వాడి పారేశారు. దీని మూలంగా సముద్ర జలాలలో జీవ వైవిద్యం పూర్తిగా నాశనమైపోయింది. ప్లాస్టిక్ మూలంగా భూమి కలుషితం అయ్యి నేలపై జీవజాతి అంతరించిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే జరగాల్సిన నష్టం చేయి జారిపోయింది. ప్రతి ఒక్కరం బాధ్యతా యుతంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి నిరంతరం అన్ని వేదికలు, వేడుకల మీద ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. లేకపోతే మనమందరం ఈ విపత్తులో కొట్టుకుపోయే ప్రమాదం ఉంది." అని సంస్థ అధ్యక్షుడు భద్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి, సంస్థ కోశాధికారి భారత ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ ఇండియా బోర్డు మెంబర్ ఎండి రిజ్వాన్, సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ మిట్టపల్లి రామకృష్ణ రాయలసీమ విభాగం అధ్యక్షులు, సునీల్ రెడ్డి ప్రముఖ యువ కవి రచయిత ఎంఎస్ ఆర్ ప్రపంచ పర్యావరణ సంస్థ పిఆర్ఓ చందు, సోషల్ మీడియా విభాగం తేజ వివిధ ప్రాంతాలలో పెద్ద ఎత్తున పర్యావరణ ప్రేమికులు, ప్రపంచ పర్యావరణ సంస్థ బృందం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతామని ప్లాస్టిక్ రహిత భూగోళాన్ని నిర్మిద్దామని ప్రతిజ్ఞ చేశారు.

# ఘనంగా ముగిసిన శ్రీ గురు పీఠం విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు!

ముఖ్య అతిథులుగా విశ్వ యోగి విశ్వంజీ మహారాజ్, ప్రభుత్వ సలహాదారుడు కేసి వేణుగోపాల్ దంపతులు

సాక్ష్యం న్యూస్ ,శివంపేట:
శివ్వంపేట మండల కేంద్రంలోని



గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు పీఠంలో దేవత మూర్తుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం మూడు రోజుల లోభాగంగా మూడవ రోజు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్ద గోనిజిన్నారం శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మధ్య గవ్యాంతపూజలు, మార్జనలు, వాస్తు పూజ, వాస్తు హోమము, వాస్తు బలి పర్యగ్నికరణ, గ్రామ ప్రదక్షిణ, లక్ష గోధారణ, జలాధివాసము, క్షీరాధివాసము, నీరాజన, మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వినియోగము. ధాన్యాధివాసము, శాంతి కుంభ స్థాపనలు, శాలార్చన, మంటపార్చన, మూర్తిహోమ, శాంతిహోమ, దిశాహోమ, అంగ ప్రత్యంగ హోమములు, వస్త్రాదివాసము , పాలాదివాసము, హారతి మంత్రపుష్పము వంటి కార్యక్రమాలు వేద పండితుల మధ్య మూడవ రోజు పూజకార్యక్రమాలు కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దత్తస్వరూపులు శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజి మహారాజ్ విశ్వ గురుపీఠం, విశ్వనగరం, గుంటూరు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో శ్రీ దత్తాత్రేయ స్వామి, మరియు శ్రీ సాయి బాబ దేవాలయమునకు వచ్చిన భక్తులకు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ రమాదేవి పుణ్య దంపతులు గురు పీఠం ట్రస్ట్ సభ్యుల సహకారంతో



దర్శనమునకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు కే సి వేణుగోపాల్ నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి సీఐ రంగా కృష్ణ శివ్వంపేట ఎమ్మార్వో కమలాద్రి శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు పబ్బ రమేష్ గుప్తా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడకని సుదర్శన్ గౌడ్ శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు రమాదేవి సూర్యం కుమార్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రాజా రమణ గౌడ్ పబ్బ మహేష్ గుప్తా మారెళ్ళ మోహన్రావు నోముల హనుమాన్ రాజ్యం బిక్షపతి శాస్త్రుల వామన్ శర్మ వేద పండితులు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన టౌన్ సిఐ రఘుపతిరెడ్డి

నర్సంపేట జూన్ 6( సాక్ష్యం న్యూస్ ):
ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా ఏఎస్ ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు ఎర్రబోయిన రాజశేఖర్ అద్వర్యంలో నర్సంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో టౌన్ సి.ఐ. రఘుపతిరెడ్డి



చేతుల మీదుగా మామిడి మొక్కను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవ మనుగడ అంతరించి పోకుండా ఉండటానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి,భవిష్యత్ తరాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. పర్యావరణ వేత్త, ఉత్తమ సేవా అవార్డ్ గ్రహీత రాజశేఖర్ మాట్లాడుతూ ఓజోన్ పొర దెబ్బ తినకుండా,అధిక ఉష్ణోగ్రతలు అరికట్టడానికి ఇంధన కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈకార్యక్రమంలో టౌన్ ఎస్.ఐ.రవికుమార్,ప్రతిభ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, గిరిగాని సుదర్శన్,స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, కాసుల వెంకటాచారి,గుంటి సంజీవ,పోలీసులు, వీరన్న,శ్రీలత,మహేష్,బిక్షపతి,రవి లు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో ప్రేమ జంటపై దాడి

వరంగల్ జూన్ 5 ( సాక్ష్యం న్యూస్ ):
పోలీస్ స్టేషన్ ఆవరణలోనే ప్రేమ జంటపై దాడి జరిగింది.



వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రేమ పెళ్లి వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. హన్మకొండ జిల్లా శాయంపేట మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన నితీషా, శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన పల్లెబోయిన మణిరాజ్, గత నెల 24న వడాల నితీషా ను ప్రేమ వివాహం చేసుకున్నాడు, పెళ్లి అనంతరం శనిగరంలోని తన చిన్నమ్మ ఇంట్లో వారు కొంత కాలం తలదాచుకు న్నారు.విషయం తెలుసుకున్న యువతి బంధువులు వారిపై దాడికి యత్నించా రు. దీంతో వారు అక్కడి నుంచి బయటపడి పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలోనే యువతి బంధువులు యువకుడిపై విచక్షణా రహితంగా దాడి చేశారు. యువకుడిపై పిడిగుద్దులతో దాడి చేసి యువతిని లాక్కెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు యువతి బంధువులను అడ్డుకొని పలువురిపై హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. ఆ తరువాత ప్రేమ జంటకు పోలీసులు ఆశ్రయం కల్పించారు. నితీషను పోలీస్ స్టేషన్ లోకి తీసుకెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చారు. తను తన భర్తతోనే ఉంటానని పోలీసులకు నితీష తేల్చి చెప్పింది. దీంతో పోలీసులు నితీష తల్లిదండ్రులను, బంధువులను అక్కడి నుంచి పంపించేశారు.

## గణేష్ టెంపుల్ నూతన పాలన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

సికింద్రాబాద్ జూన్ 5 (సాక్ష్యం న్యూస్):
సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ కు ఇటీవలే నియమితులైన నూతన పాలక కమిటి సభ్యులు టెంపుల్ చైర్మన్ ప్రభాకర్ యాదవ్, సభ్యులు నరేందర్ యాదవ్, జాజుల ఆంజనేయులు, నాగులపల్లి మల్లేష్, వి. సంతోష్, రామ్ సాయి కుమార్, బట్టు బిక్షపతి, నందికంటి నాగమణి, నరేందర్, వేణుగోపాల్ చారి, అనిల్



యాదవ్, నిమ్మ వందన, మాణిక్య ప్రభు, వంగ నరేష్ ల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు ఎమ్మెల్యే శ్రీగణేష్. సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ ఎంతో పేరొందిన దేవాలయం, ఎంతో విశిష్టత ఉందని అలాంటి దేవాలయానికి పాలక కమిటి సభ్యులు గా నియమితులవడం అదృష్టం అని అను నిత్యం వేలాది భక్తులు దర్శించుకుంటారని ఆలయాన్ని సమర్దంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఆలయానికి పార్కింగ్ సమస్య ఉందని అది పరిష్కరించడానికి ప్రయత్నం చేద్దామని ఆలయ అభివృద్ధికి అన్ని రకాలుగా సహయసహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామి ఇవ్వడం జరిగింది. స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరికి సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు కలగాలని వినాయకున్ని వేడుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి వేద మంత్రాలు, ఆశీర్వచనంతో పాటు తీర్థ ప్రసాదాలు అందించారు.

# అన్యాక్రాంతమవుతున్న ఆలయ భూములు

### మట్టి పేరుతో గుప్తనిధుల త్రవ్వకాలు

### అధికారులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు





**వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మరావుపేట శివారు బాలుతండ గ్రామంలో గల త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయ భూముల అన్యాక్రాంతమవుతున్నాయి. ఆలయ భూములను పరిరక్షించాల్సిన అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడంతో సుమారు 95 ఏకరాల భూమి అక్రమణకు గురైంది. త్రికూట త్రిలింగేశ్వరస్వామి ప్రధాన ఆలయం ,కొంత దూరంలో నలు వైపుల ఉప ఆలయాలు ఉన్నాయి. ప్రధాన ఆలయం వదిలి చుట్టుప్రక్కల స్థలం ,ఉప ఆలయాలను ఆక్రమించి అక్రమంగా కొంతమంది సాగుచేస్తున్నారు. దీంతో బాలుతండ గ్రామపంచాయతీ లో ఉన్న పురాతన ఆలయం , ఆలయ మాన్యం భూముల రక్షణకు బాలుతండా గ్రామస్థులు నడుం బిగించారు.**

ఖానాపురం జూన్ 5 ( సాక్ష్యం న్యూస్ ) :
ఆలయ భూములలో మట్టి పేరుతో జెసీబీలతో బావుల మాదిరి గోతులను తీస్తున్నారని తెలిపారు. రెండు రోజుల క్రితం మట్టి పేరుతో గుప్తనిధుల



త్రవ్వకాలు చేపట్టారని, ఈవిషయమై పోలీసులకు ,ఆర్డీవో ,రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు భానోత్ బాలక్రిష్ణ ,గుగులోత్ శ్రీను ,బోడ వెంకన్నలు పలువురు గ్రామస్తులు తెలిపారు. సుమారు1245లో కాకతీయ రాజులు నిర్మించిన శ్రీ త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయం ఒకే ఆలయం మూడుదిక్కుల మూడు శివలింగాలు కలిగి ఉండడం దేశంలోనే ప్రత్యేకత స్థానం కలిగి ఉంది. ఆలయం నలువైపుల నాలుగు శక్తి ఉప ఆలయాలు ఉన్నాయి. అక్రమణకు గురైన స్థలంలో ఇటివల నాగదేవత విగ్రహాం బయట పడడం విశేషం . కాగా నిజాం నిరంకుశ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా దేశ్ ముఖ్ ధర్మరాయుడు తిరుగుబాటు చేశాడు. ఇదే ప్రాంతంలో రహాస్యస్థావరం ఏర్పర్చుకుని దేశ్ ముఖ్ లు ,భూస్వాముల గడీలపై దాడి చేసీ భారీ ఎత్తున బంగారు అభరణాలు దోచి దాచేవాడని పూర్వీకులు చెబుతున్నారు. పేదవారికి అండగా ఉంటూ ఆపదలో ఆదుకుని పేదల గుండెల్లో ధర్మరాయుడిగా నిలిచాడన్నారు. అప్పట్లో దాచిన నిధులు కొంతమందికి దొరికాయని చెబుతుంటారు. ఇప్పటికి ఆలయ పరిసర ప్రాంతాలలో త్రవ్యకాలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఆలయ అభివృద్ధికి ,ఆలయ భూముల పరిరక్షణకు సహాకరించాలని స్థానికులు కోరారు. దేశంలోనే ప్రత్యేకత కలిగిన శ్రీ త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పురవాస్తు శాఖ ,ఎండోమెంట్ అధికారులు దృష్టి సారించాలని బానోత్ బాలక్రిష్ణ , గుగులోత్ శ్రీను ,బోడ వెంకన్న ,తెజావత్ లాలు, తెజావత్ దామోదర్ , పిల్లలమర్రి ఈర్య ,భూక్యలాలు ,గుగులోత్ రమేష్ ,జి.కిషన్ ,జి.రెడ్యా ,మంగ్యా ,అలువాల కిరణ్ ,కదిరె ఏల్లగౌడ్ పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

## మహీంద్రా ట్రాక్టర్ అశ్వమేధ యాగం ర్యాలీకి మహబూబ్ నగర్ లో ఘన స్వాగతం



మహబూబ్ నగర్(సాక్ష్యం):
దేశంలో 40 లక్షలకు పైగా నమ్మకమైన మరియు సంతృప్తికరమైన కస్టమర్లలో దేశంలో అతిపెద్ద సంస్థగా మహేంద్ర ట్రాక్టర్లు గత నాలుగు సంవత్సరాలుగా నెంబర్ వన్ గా కొనసాగుతుంది అని మహీంద్రా ట్రాక్టర్ టెరిటరీ మేనేజర్ యాసిఫ్ మొగల్ , మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా అధీకృత విక్రయదారులు శ్రీ జయరామ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బెక్కరి రామిరెడ్డి ,సీఈఓ సరసయ్య మరియు మార్కెటింగ్ జిఎం ఎస్ రామకృష్ణ తెలియజేయడం జరిగినది. అశ్వమేధ యాగం ప్రారంభించిన మహేంద్ర ట్రాక్టర్ల కంపెనీ దేశవ్యాప్తంగా ఐదు ట్రాక్టర్లని ఐదు దిక్కులకు విడుదల చేసి దేశవ్యాప్తంగా మహేంద్ర కంపెనీ తన ప్రస్థానాన్ని మరింతగా చాటుకుంటున్న విషయము తెలిసిందే.ఈ క్రమంలో ఇటీవల నాగపూర్ నుండి తన జైత్రయాత్రను ప్రారంభించుకొని మహేంద్ర ట్రాక్టర్ గురువారం నాడు మహబూబ్ నగర్ జిల్లాలో అడుగు పెట్టింది.ఈ సందర్భంగా మహబూబ్ నగర్ శ్రీ జయరామ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో



మహబూబ్నగర్ సరిహద్దుల్లో అశ్వమేధ యాగం ట్రాక్టర్ కు కస్టమర్లు అందరూ ఘన స్వాగతం పలికినారు. అనంతరం శ్రీ జయరామ్ ఆటోమోటివ్ వారి ఆధ్వర్యంలో గురువారం రోజు వేద పండితుడి ఆశీర్వాదాలు వేదమంత్రాలలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది .మరియు 475 యువో టేక్ ప్లేస్ %ఎ%1 అనే నూతన ట్రాక్టర్ ను కస్టమర్ల సమక్షంలో మార్కెట్లోకి ఆవిష్కరించారు
అనంతరం మహేంద్ర ట్రాక్టర్లను మహబూబ్ నగర్ పట్టణం యందు భగీరథ కాలనీ, బస్టాండ్, మెట్టుగడ్డ పిస్తా హౌస్, క్రిస్టియన్ పల్లి మీదుగా భారీగా ర్యాలీ చేయడం జరిగినది . ఈ ర్యాలీ మహబూబ్నగర్ పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నది ఈ సందర్భంగా మహేంద్ర ట్రాక్టర్ డీలర్ అయిన బెక్కరి రాంరెడ్డి ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మహేంద్ర ట్రాక్టర్ కస్టమర్స్, సేల్స్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి డిస్టిక్ మేనేజర్ రామకృష్ణ, మల్లేష్ మరియు సంస్థ సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగినది

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

సికింద్రాబాద్, సాక్ష్యం, జూన్ 5 :
పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతతో పాటు మన భవిష్యత్తుకు





భద్రత అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్, ప్రోగ్రాం కన్వీనర్ పోచయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి పేర్కొన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో సీతాఫల్మండి మేడి బావి వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ మొక్కలను నాటాలని చెట్లను పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్య కరమైన వాతావరణాన్ని అందించాలని చెప్పారు. నీటిని వృధా చేయకుండా వర్షపు నీటిని నిలువచేసుకోవాలని సూచించారు. విద్యుత్ వినియోగాన్ని సైతం తగ్గించి సౌరశక్తికి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చైతన్యదాయకమైన అడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రోగ్రాం కన్వీనర్ పోచయ్య యాదవ్, నాయకులు జిల్లా కన్వీనర్ వినయ్, కందాడి నాగేశ్వర్ రెడ్డి, ప్రభు గుప్తా, కృష్ణ, బిక్షపతి, డివిజన్ అధ్యక్షులు నరేష్, అంబాల రాజేశ్వరరావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నెల్లూరులో నలుగురికి కరోనా లక్షణాలు

### అనంతలో ఓ మహిళకు కరోనా పాజిటివ్

నెల్లూరు,జూన్5(సాక్ష్యం) :
నెల్లూరులో కరోనా కలకలం సృష్టిస్తోంది. నలుగురికి కరోనా లక్షణాలు ఉన్నట్లు– జీజీహెచ్ సిబ్బంది గుర్తించారు. అనుమానితుల నమూనాలను వ్యాధి నిర్ధారణ కోసం ల్యాబ్ కి పంపినట్లు– వైద్యాధికారులు తెలిపారు. దీంతో చుట్టుపక్కల జనాలు భయాందోళనకు గురవుతున్నారు. తాజాగా అనంతపురం జిల్లాలో కరోనా కేసు నమోదయ్యింది. జిల్లాలో ఇది తొలి కేసు. అనంతపురంలోని పాతూరుకు చెందిన ఓ మహిళకు జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలతో చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరగా.. అనుమానంతో కరోనా –టె–స్ట్ నిర్వహించారు. డాక్టర్లు అనుమానించినట్లే ఆమెకు కరోనా పాజిటివ్ గా నిర్దారణ అయ్యింది. హోం ఐసోలేషన్‌లో ఉంటానని వైద్యులకు మహిళ చెప్పినట్లు– తెలుస్తోంది. ఇక జిల్లాలో కొవిడ్ కేసు నమోదు అవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ



అధికారులు హెచ్చరించారు. మరోవైపు.. దేశంలో కరోనా మహమ్మారి విజృంభిస్తోంది.. రోజరోజుకు కరోనా కేసులు పెరుగుతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 4 వేల 866 యాక్టివ్ కేసులు ఉన్నట్లు– సమాచారం. గత 24 గంటల్లో ఒక వెయ్యి 238 కొత్త కేసులు నమోదైనట్లు– వెల్లడించింది ఆరోగ్య శాఖ. ఇదిలా ఉండగా ఏపీలో కూడా కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి.

## లక్ష్మి శ్రీనివాస ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాప్ ప్రారంభోత్సవంలి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా కేంద్రంలో హోల్సేల్ గా ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాపు వేమునూరి రాజేంద్రప్రసాద్ హోల్సేల్ రేట్లతో ప్రజల అభిమానం పొందిన షాప్ గురువారం రోజున ప్రారంభించారు. ఈ యొక్క షాప్






ఓపెనింగ్ కు జనగామ జిల్లా కార్పెంటర్ అసోసియేషన్ సభ్యులను అందరిని ఆహ్వానించగా జిల్లా అధ్యక్షులు దీగోజు నరసింహ చారి.జిల్లా అధ్యక్షులు దీగోజు సాంబాచారి. ఆధ్వర్యంలో జనగామ జిల్లా కార్పెంటర్స్ అధిక సంఖ్యలో పాల్గొని వేమునూరు రాజేంద్రప్రసాద్ వ్యాపారం మంచి అభివృద్ధి పదంలో జరగాలని కోరారు. కార్పెంటర్ అందరూ తమ వంతు సహకారాలు ఉంటాయని తెలియజేశారు జనగామలో మార్వాడి షాపుల వారి కంటే రేట్లు తగ్గింపు ఇచ్చుకుంటూ నాణ్యమైన వస్తువులను అందజేస్తానని వేమునూరు రాజేంద్రప్రసాద్ తెలియజేశారు కావున జనగామ జిల్లాలోని నూతన గృహములు కట్టుకునే యజమానులకు తక్కువ ధరకే ఫర్నిచర్ ముడి సామాగ్రిని అందజేస్తానని ఇందుమూలంగా వారు తెలియజేశారు.

## ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే లక్ష్యం

**పెట్టుబడులు రాకూడదన్నది జగన్ ఆలోచన**
**పనిలేకనే వెన్నుపోటు దినమంటూ ఆందోళనలు**
**ఇలాగే చేస్తే 11లో 10 పోతాయని రామ్మోహన్ ఎద్దేవా**

శ్రీకాకుళం,జూన్5(సాక్ష్యం): వైకాపా అధినేత జగన్.. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే పనిగా పెట్టుకున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు విమర్శించారు. వైకాపా ప్రభుత్వం చెయ్యలేని ఎన్నో పనులను కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసి చూపించిందని అన్నారు. శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదిలో దురుద్దేశ ఆందోళనలు తప్ప నిర్మాణాత్మక సూచనలు చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలి. పెట్టుబడులు రాకూడదన్నది జగన్ ఆలోచనగా ఉందన్నారు. రాష్ట్రానికి జగన్ తీరని ద్రోహం చేశారు. అందుకే ప్రజలు ఆ పార్టీని 11కే పరిమితం చేశారు. జగన్ తీరు మార్చుకోకపోతే 11లో ఈసారి మిగిలేది ఒకటే అని రామ్మోహన్ నాయుడు ఎద్దేవా చేశారు. వెన్నుపోటు- దినోత్సవం కేవలం పనిలేక చేసినట్టుగా ఉందని.. కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం చాలా కార్యక్రమాలు చేసిందన్నారు. ఏడాది కాలంలో పెన్షన్, అన్నక్యాంటీన్, ఉచిత గ్యాస్ సిలిండర్, యువతకి డీఎస్సీ వంటి కార్యక్రమాలు చేసిందన్నారు. కేంద్రప్రభుత్వం సహకారంతో అమరావతి, పోలవరం, రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ వంటి అసలు జరగవు అనుకున్న కార్యక్రమాలు చేసి చూపించామని తెలిపారు. ప్రతిపక్షానికి ఆనాడే ప్రజలు వెన్ను విరిచారని.. అందుకే 11 సీట్లకు రాష్ట్ర ప్రజలు పరిమితం చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మోడీ కలిసి ఒక బ్రాండ్ క్రియేట్ చేశారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కొనియాడారు. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి ఉపయోగపడే పని ఒక్కటి కూడా చెయ్యడం లేదని.. ఆ బ్రాండ్ వాల్యూ తియ్యడానికి వైసీపీ చూస్తోందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశం రాష్ట్రానికి పెట్టు-బడులు రాకుండా చేయడమే అని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ.. రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందని ప్రజలు అనేకునేలా చేస్తున్నారన్నారు. ఇలానే కొనసాగిస్తే వైఎస్ఆర్సీసీకి రానున్న రోజుల్లో 11లో 10 తీసి ఒక్క సీటుకే పరిమితం చేస్తారని విమర్శించారు. ఇక్కడ జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో మంత్రిపాల్గొన్నారు. అలాగే మొక్కలు నాటారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: పవన్

అమరావతి,జూన్5(సాక్ష్యం): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్యావరణ దినోత్సవం సందర్భంగా డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్టుపెట్టారు. భవిష్యత్ తరాలకి అందించాల్సిన గొప్ప బహుమతి శుభ్రమైన పర్యావరణం.. చెట్లు నాటి పచ్చదనాన్ని పెంచుదాం.. నీటి కాలుష్యాన్ని నివారిద్దాం నీటి వనరులను కాపాడుకుందాం.. వన్యప్రాణులను రక్షించుకుందాం.. జీవవైవిధ్యాన్ని పరిరక్షిద్దాం.. పర్యావరణాన్ని ప్రేమిద్దాం.. భవిష్యత్ తరాల భద్రతకై కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు.. ఇక, సుసంపన్నమైన ప్రకృతిని మన పిల్లలకు బహుమతిగా ఇద్దాం.. ఇది మన భూమి.. ఇది మన బాధ్యత అని తన ట్వీట్‌లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు..

## హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంగా వనమనోహత్సవం

**2.60 లక్షల మొక్కలు నాటాలన్న సంకల్పం**
**పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీలో కలెక్టర్**

విజయవాడ,జూన్5(సాక్ష్యం): హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంలో భాగంగా జిల్లాలో ఈ ఏడాది వనమనోహత్సవం సందర్భంగా 2.60 లక్షల మొక్కలు నాటాలన్న సంకల్పంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, పచ్చదనంతో కళకళలాడుతూ జిల్లాకు బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకొచ్చేందుకు కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నగరంలోని సత్యనారాయణపురంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని గురువారం కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందన్నారు. మారుతున్న వాతావరణ మార్పులతో పాటు సంప్రదాయ ఇంధన వనరులను అవసరానికి మించి వినియోగిస్తుండటం వల్ల విపరీతమైన కాలుష్యం ఏర్పడి ఎన్నో అనర్థాలకు దారితీస్తోంద న్నారు. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలకు కారణం వాతావరణంలో సమతుల్యత దెబ్బతినడమేనన్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి దేశాన్ని రక్షించుకోవాలంటే మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడ మేనన్నారు. ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షిస్తే చాలని.. దేశం పచ్చదనంతో విరాజిల్లుతుందన్నారు. జిల్లాలో ఈ ఏడాది వనమహోత్సవంలో 2 లక్షల 60 వేల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్దేశిరచు కున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా చేపట్టే కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. పట్టణాల్లో సాధ్యమైనంత మేరకు మొక్కలు నాటి సంరక్షించాల్సిన అవసరముందన్నారు. భూమిపైనే కాక భవనాలపై మిద్దెతోటలను పెంచినట్లయితే నగరాన్ని కాలుష్యం కోరలు నుంచి కాపాడు కోగలుగుతామన్నారు. మొక్కలు నాటి సంరక్షించేందుకు ముందుకు వచ్చే ప్రతిఒక్కరికీ అవసరమైన మొక్కలను అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందన్నారు. ర్యాలీలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ పి.శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, సేఫ్ ఎన్విరాన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వెలగపూడి వెంకటేశ్వరరావు, వన్ ఎర్త్‌వన్ లైఫ్ ప్రతినిధి ఏలూరి లీలా కుమారి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విద్యార్థినులు తదితరులు హాజరయ్యారు.

## ప్రపంచ దేశాలకు ఆపరేషన్ సిందూర్ వివరాలు

**పాక్ ఉగ్రవాద చర్యలను అంతటా ఎండగట్టాం**
**విదేశీ పృటన వివరాలను విదేశాంగ మంత్రికి సమర్పిస్తాం**
**తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు**

న్యూఢిల్లీ,జూన్5(సాక్ష్యం): ఆపరేషన్ సిందూర్ పరిణామాలు, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న తీరును ఖతార్, సౌత్ ఆఫ్రికా, ఈజిప్ట్, ఇటోపియాలోని ప్రతినిధులకు వివరించామని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. తాము నాలుగు దేశాలు వెళ్లామని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. వారి నుంచి అపూర్వ స్పందన వచ్చిందని పేర్కొన్నారు. వివిధ దేశాల్లోని మాజీ ప్రధానమంత్రులు, డిప్యూటీ-స్పీకర్లను కలిసి వివరించామని తెలిపారు. తాము కలిసిన ప్రతి దగ్గర భారతదేశం ఎందుకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందనే విషయం గురించి వివరించామని అన్నారు. సామాన్యులకు ఎలాంటి నష్టం జరగకుండా ఉగ్రవాదుల స్థావరాలను ఎలా టార్గెట్ చేశామనేది వివరించామని లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ప్రధానమంత్రి నరంద్రమోదీ, విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్, కేంద్రమంత్రి కిరణ్ రిజుజు సూచనమేరకు 7 పార్లమెంట్ బృందాలతో కూడిన ఎంపీలందరం 35 దేశాల్లో పర్యటించామని శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్‌తో భేటీ అవుతామని తెలిపారు. విదేశీ పర్యటన అంశాలను వివరిస్తామని చెప్పారు. ఏ దేశానికి వెళ్లినా పాకిస్థాన్ టెర్రరిజాన్ని పెంచి పోషిస్తున్న అంశాన్ని చెబుతున్నారని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. భారతదేశం ఎప్పుడూ శాంతిని మాత్రమే కోరుకుందని వివరించారు. ఉగ్రవాదుల స్థావరాలు ధ్వంసం చేశామని చెప్పుకొచ్చారు. పాకిస్థాన్ న్యూక్లియర్ పేరుతో బ్లాక్‌మెయిల్ చేసేలా ప్రయత్నం చేస్తే దానికి భయపడేదిలేదని తాము చెప్పామని అన్నారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా ఆయా దేశాలు ముందుకెళ్లాలని సూచించామని చెప్పారు. టెర్రరిజాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ తీరును ఎండగట్టామని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పాకిస్థాన్‌కు ప్రపంచ దేశాల నుంచి ఆర్థిక సహాయం అందకుండా చూడాలని కోరాం, వారిచ్చే నిధుల ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని చెప్పుకొచ్చారు. విదేశాలకు వెళ్లే బృందాల్లో తప్పకుండా టీడీపీ తరపున వెళ్లాలని సూచించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. టెర్రరిజంపై భారత విధానం ఏంటో పలు దేశాల్లోని ప్రతినిధులకు వివరించామని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

# వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం

- పర్యావరణ పరిరక్షణలో ఏపిని అగ్రగామిగా నిలబెడతాం
- వచ్చే ఏడాదికల్లా ప్లాస్టిక్ వినియోగం లేకుండా చేస్తాం
- వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తాం
- రాఖీ రోజున అన్నల నక్షాత్రానికి అనుగుణంగా విత్తనాల పంపిణీ
- వనజీవి రామయ్య స్ఫూర్తిని మువలేము
- పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు
- పవన్ కళ్యాణ్‌తో కలసి మొక్కలు నాటిన బాబు



అమరావతి,జూన్5(సాక్ష్యం): వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతి పరిధిలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతవరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మొన్నటి వరకు వనజీవి రామయ్యను చూశామని.. ఆయన లేకపోయినా ఇప్పుడు నల్లమల పరిరక్షణ కోసం అంకారావు కృషి చేస్తున్నారని అన్నారు. ఈరోజు ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. రాయలసీమ ప్రాంతంలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోందని.. దీని పర్యావసానంగా ఇతర ప్రాంతాల్లో కూడా గ్రీన్ కవర్ పెరుగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వానికి చెట్ల వల్ల ఉపయోగం తెలియదని.. వారికి చెట్లు నరకడం తప్ప చెట్లు పెట్టడం తెలియదని విమర్శించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో వెళితే కింద రోడ్డుపై చెట్లు నరికేవారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వస్తుంటే ఎక్కడైనా ఒక్క చెట్టు తాము నరుకుతున్నామా అని ప్రశ్నించారు. కొన్ని దేశాల్లో చెట్లు నరికితే శాశ్వతంగా జైల్లో పెడతారన్నారు. చెట్లు నరికితే మనిషిని చంపినట్టే అని కొన్ని దేశాల్లో చట్టాలు కూడా ఉన్నాయన్నారు. నాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 37 శాతం గ్రీన్ కవర్ రావాల్సి ఉందన్నారు. జీవితంలో 10 చెట్లు కంటే ఎక్కువ పెట్టి పెంచుతున్నవారు ఉన్నారని.. అసలు చెట్లు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది అని సీఎం చంద్రబాబు నిలదీశారు. అందుకే ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలన్నారు. గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికే పెద్ద సవాల్‌గా మారింది. దీంతో వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. పద్మశ్రీ వనజీవి రామయ్య నా వద్దకు ఎప్పుడు వచ్చినా.. మొక్క తీసుకుని వచ్చేవారు. ఆయన్ను అందరం స్మరించుకోవాల్సిన అవసరముంది. ఇవాళ 16 రకాల మొక్కలు నాటాం. మూడేళ్ల వరకు మనం మొక్కను కాపాడితే తర్వాత అదే పెరుగుతుంది. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం కూడా పర్యావరణ పరిరక్షణలో కీలకమైంది. స్వర్ణాంధ్ర అంటే కేవలం ఆదాయం పెంచడం మాత్రమే కాదు. ఆరోగ్యం, పర్యావరణాన్ని రక్షించుకోవడమూ అందులో భాగమే. నా మనసుకు బాగా దగ్గరగా ఉండే సబ్జెక్ట్ పర్యావరణ పరిరక్షణ అని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం మనుషులకే కాదు.. జంతువులకూ ప్రమాదంగా మారింది. మనం తినే తిండి, పండించే పంటలు ప్లాస్టిక్ మయం అవుతున్నాయి. కొందరు చికెన్ వ్యర్థాలను చేపల పెంపకంలో వాడుతున్నారు. చేపలకు చికెన్ వ్యర్థాలు వేస్తే... అనారోగ్య సమస్యలు వస్తాయి. స్వార్థంతో కాకుండా అందరం భావితరాల కోసం బతకాలి. రాయలసీమలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోంది. చెత్త నుంచి కూడా సంపద సృష్టించే మార్గాలు ఉన్నాయి. వరి వ్యర్థాల నుంచి కూడా బయో ఫ్యూయల్ తయారు చేసే అవకాశం ఉంది. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రయత్నాలను గతంలోనే ప్రారంభించాం. తెదేపా ప్రారంభించిన ప్రయత్నాలను గత వైకాపా ప్రభుత్వం మధ్యలోనే నిలిపివేసిందని చంద్రబాబు అన్నారు.రాఖీలు కట్టే చెల్లెమ్మలకు ఇకపై అన్న నక్షత్రం పేరుకు తగ్గట్టుగా విత్తనాలు ఇస్తామన్నారు. ఈ ఏడాదిలోనే ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చూడతామని తెలిపారు. నక్షత్రం చూసుకుని అన్నకు రాఖీ కడితే చెట్ల పెంపకానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఇంట్లో రూఫ్ టాప్ గార్డెన్ లేదా కిచెన్ గార్డెన్ ఏర్పాటు- చేసుకోవాలని సూచించారు. చేపలు, చికెన్, ఇళ్లలో నుంచి వచ్చే వేస్ట్‌తో రీసైక్లింగ్‌కు ఉపయోగిస్తామన్నారు. నల్లమల అడవుల్లో విలువైన మూలికలు ఉన్నాయన్నారు. ఎర్రచందనంతో పాటు- నల్లమల అడవులలో ఉన్న వనమూలికలనూ కాపాడుకోవాలని చెప్పుకొచ్చారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని.. వచ్చే మూడేళ్లలో వెస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు వస్తున్నాయన్నారు. వచ్చే ఏడాది నాటికి పూర్తిగా ప్లాస్టిక్‌ను నిషేధిస్తామన్నారు. 175 నియోజక వర్గాల్లో నగర వనాలు ఏర్పాటు- చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఇదే రోజు కోటి మొక్కలు నాటాలని సంకల్పం పెట్టుకున్నాం అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.. అమరావతి రాజధాని ప్రాంతం అనంతవరంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం - వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభం అయింది. సభ ప్రాంగణంలో ఏర్పా-టైన స్టాళ్లను పరిశీలించారు సీఎం చంద్రబాబు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, కొంతమంది మంత్రులు అధికారులు కూడా స్టాళ్లు పరిశీలించారు.. స్టాల్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు చంద్రబాబు, పవన్ కల్యాణ్... పర్యావరణ దినోత్సవానికి గుర్తుగా మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ఇదే రోజు కోటి మొక్కలు నాటాలని సంకల్పం పెట్టుకున్నాం అన్నారు.. అడవుల్లో కార్చిచ్చు ఆపే ప్రయత్నాలు చేయాలన్న ఆయన.. అటవీ పరిరక్షణ సమితి ఉద్యమకారులు అంకారావు అడవుల పరిరక్షణకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు.. గతంలో ఇంటి అడ్రెస్ కావాలంటే అదిగో.. ఆ మర్రిచెట్టు పక్కవీధిలో అనేవారు.. ఇప్పుడు అసలు అలాంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ తలమానికంగా ఉండాలని ఆకాంక్షించారు.. ఇక, అందరికి మనస్ఫూర్తిగా పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

# గిన్నిస్ బుక్ రికార్డు సాధించేలా యోగా

- జూన్ 21 విశాఖలో 5లక్షల మందితో నిర్వహణ
- ముఖ్య అతిథిగా ప్రధాని మోడీ రాక
- రీ సైక్లింగ్‌పై ప్రత్యేక పాలసీ తీసుకు వస్తాం: చంద్రబాబు



అమరావతి,జూన్5(సాక్ష్యం): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ యోగా కార్యక్రమం గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించాలని ఆకాంక్షించారు. విశాఖపట్నంలోని ఆర్కేబీచ్‌లో 5 లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు జారీ అవుతాయని ప్రకటించారు. యోగా అనేది ప్రజలందరి జీవితంలో భాగమైందని.. ప్రజలు ఆరోగ్యవంతులు కావాలని కోరుకున్నారు. ఏపీలో గ్రీన్ కవర్ పెంచటం, గ్రీన్ ఎనర్జీ సాధించటం, సర్క్యులర్ ఎకానమీ, ప్రజల ఆరోగ్యం కోసమే యోగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇదే స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించడమే లక్ష్యంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్లాస్టిక్ మానవాళికి పెనుసవాల్‌గా మారిపోయిందని తెలిపారు. ఆవులు, గేదెలు ప్లాస్టిక్ వ్యర్థాలను తింటు-న్నాయని.. ఆ పాలనే మనం తాగుతున్నామని వివరించారు. ఏనుగులు కూడా ప్లాస్టిక్ తిని అనారోగ్యం పాలవుతున్నాయని చెప్పారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రతీ నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడా కనిపించకుండా చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. భూతాపంతో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయని.. గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికి సవాల్‌గా మారిందని చెప్పుకొచ్చారు. వర్షాలు తగ్గాయి, భూగర్భజలాలు ఇంకిపోతున్నాయి, సాగునీరు తగ్గిపోతోందని అన్నారు. భూగర్భ జలాల్లో ఎ÷-లోరైడ్ పెరిగి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఏపీలోని 68 నియోజకవర్గాల్లో ఉన్న నగరవనాలను 175 నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రీసైక్లింగ్‌పై ప్రత్యేక పాలసీ తీసుకురావాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాజధాని అమరావతి ప్రాంతంలోని అనంతవరం గ్రామంలో ఏర్పాటు- చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రీసైక్లింగ్ అంశంలో శాఖల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రధాని నరేంద్రమోడీ చేసిన సూచనలు సైతం పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మియావాకీ గార్డెన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలంటూ దిశానిర్దేశం చేశారు. మలేషియా, సింగపూర్, సౌత్ కొరియా, జపాన్, అమెరికాలో మియావాకీ విధానాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. పంచాయతీ రాజ్, పట్టణాభివృద్ధి, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల సమన్వయంతో ప్రతీ 15 రోజులకోసారి రీసైక్లింగ్ విధానంపై తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సైక్లింగ్‌పై మూడు ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి.. మొబైల్ వాహనం ద్వారా కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు- డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతోపాటు- పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. రోవైపు రాజధాని అమరావతిని కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న క్రమంలో ఆ ప్రాంతలో 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ ఉండేలా నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతోంది. భవిష్యత్తులో కనీసం 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటుంది. సింగపూర్, జపాన్‌తో సంప్రదించి అక్కడ ప్లాంటేషన్ ఎలా ఉందో.. అదే తరహాలో ఇక్కడ సైతం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

# మొక్కలు నాటుదాం..పర్యావరణం కాపాడుదాం

- రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలను నాటే కార్యక్రమం
- పర్యావరణ సమతౌల్యతతోనే జీవన ప్రమాణాలు
- ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

విజయవాడ,జూన్5(సాక్ష్యం): మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వనమహోత్సవం -2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లి వద్ద నగరవనం వద్ద మంత్రి సత్యకుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ మొక్కలను నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మొక్కలు నాటుదాం.... పర్యావరణాన్ని కాపాడుదాం... అనే వినాదంతో రాష్ట్ర



వ్యాప్తంగా కోటి మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతౌల్యత పాటు జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో మొక్కలు నాటడం మాని చెట్లను నరికివేసేవారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటడాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ విలువను ప్రతి ఒక్కరు గుర్తించారని అన్నారు. ఒక చెట్టు-తన జీవిత కాలంలో 50 నుండి వంద సంవత్సరాల కాలంలో రూ. 10 లక్షలు విలువైన ఆక్సిజన్ ప్రకృతికి అందిస్తుందన్నారు. వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ శాతాన్ని ఉష్ణోగ్రతను తగ్గిస్తాయన్నారు. పర్యావరణ సమతుల్యత లోపించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించి వరదలు తుఫానులతో అపార నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెట్టు-ను అమ్మతో పోలుస్తూ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక చెట్టు-నాటండి) అని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. చెట్లను పెంచడం వల్ల కలిగే లాభాలను మన పిల్లలకు నేర్పి వారిలో అవగాహన పెంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న 29 శాతం గ్రీనరీని స్వర్ణాంధ్ర విజన్ 2047 నాటికి 50 శాతం పెంచేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. మొక్కలు నాటు-దాం వాటిని సంరక్షిద్దాం అనే వినాదంతో హరిత విస్తీర్ణాన్ని పెంచి ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు అవుదామని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నేడు పర్యావరణ సమతౌల్యత దెబ్బ తినడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. బుడమేరుకు ఆకస్మిక వరదలు సంభవించి నష్టాన్ని కలిగించా యని ఉదహరించారు. పకృతిని దూరం చేయకుండా దగ్గరకు తీసుకుందాం అన్నారు. చెట్లను పెంచడం సామాజిక స్పృహగా భావించి ప్రకృతిని కాపాడుకుందాం అన్నారు. తాను ప్రకృతి ప్రేమికుడునని వసంత గ్రీన్ ప్రాజెక్ట్ పేరుతో పెద్దఎత్తున మొక్కలనునాటి సంరక్షిస్తున్నానని శాసనసభ్యులు అన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మానసిక వికాసానికి యోగాంధ్ర దోహదపడుతున్నట్లే పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలను నాటి పచ్చదనం పెంచుదామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 11 శాతం ఉన్న గ్రీనరీని 33 శాతం పెంచేలా చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. దీనిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పరిసరాలు, రహదారులకు ఇరుపక్కల, గ్రామపంచాయతీలు, అంగన్వాడీలు, దేవాలయాల ఆవరణలో అటవీ, పంచాయతీరాజ్, ఉపాధి హామీ శాఖల సమన్వయంతో ఈ ఏడాది 2 లక్షల 60 వేల మొక్కలను నాటేలా ప్రణాళిక రూపొందించుకుని అమలు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డిఓ కావూరి చైతన్య, జిల్లా అటవీ శాఖ అధికారి జి. సతీష్, డిపిఓ పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డ్వామా పీడీ ఎ.రాము, జిల్లా అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె.శ్రీనివాసుల రెడ్డి, డిప్యూటీ- రేంజ్ ఆఫీసర్ పి.రాజు తదితరులు ఉన్నారు.

## భూ భారతితోనే భూ సమస్యలు శాశ్వత పరిష్కారం

ఆర్డీవో సూర్యనారాయణ



**కోదాడ జూన్ 5 (సాక్ష్యం)** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతీ రెవిన్యూ సదస్సు లని కోదాడ ఆర్డీఓ సూర్యా నారాయణ అన్నారు. గురువారం కోదాడ మండలం కొమరబండ లో భూ భారతీ రెవిన్యూ సదస్సు ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ సమస్యల దరఖాస్తులను సదస్సు ల్లో అందజేయాలన్నారు. దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ వాజీద్ అలీ, డిప్యూటీ తాసిల్దార్ సూరయ్య,ఆర్ఐలు రాజేష్, జగదీష్, సీనియర్ శశిధర్, మాజీ సర్పంచ్ సంపేట రవిగౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ సంపేట ఉపేంద ఉపేందర్ గౌడ్, రైతులు సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్మూర్ పట్టణం లోని కోర్టు ప్రాంగణమునందు గురువారం ఆర్మూర్ సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీదేవి , అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ సరళ , సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గడుగు గంగాధర్ మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ మనిషి మనుగడకు మొక్కలు ముఖ్యమని, మొక్కలు లేకుంటే మనిషి మనుగడ కష్టతరం అవుతుందని అందుకే ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. నీటి ఉరుకుల పరుగుల జీవితంలో, పెరుగుతున్న టెక్నాలజీకి పర్యావరణంలో అసభ్యత ఏర్పడుతుందని, దీనిని అధిగమించేందుకు మొక్కలే మార్గమని వారు అన్నారు. పుట్టిన ప్రతి శిశువు పేరున వారి తల్లిదండ్రులు కానీ బంధువులు కానీ మొక్కను నాటే అలవాటు పంచుకోవాలని అన్నారు. అనంతరం సాయంత్రం పర్యావరణ పరిరక్షణ ర్యాలీని ఆర్మూర్ కోర్టు ప్రాంగణము నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గటడి ఆనంద్, సంయుక్త కార్యదర్శి మద్దుల గంగాధర్, గ్రంథాలయ కార్యదర్శి శ్రావణ్ కుందారం, సీనియర్ న్యాయవాది లోక భూపతిరెడ్డి, పిపి ఖాందేశ్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు చిలుక కిష్టయ్య, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసిన ఆపద్బాంధవుడు.!

తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివ్వంపేట మండల కేంద్రంలోని శబాష్ పల్లి గ్రామానికి చెందిన సోమగారి ఆగమయ్య చిన్న కూతురు శిల్ప వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి ఆ కుటుంబానికి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పార్వతి సత్యం, బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు భిక్షపతి,మొహమ్మద్ ఇస్మైల్, గుడికందుల నర్సిములు,మార్ధమన్ వెంకటేష్,మహేష్, సురేష్,కుమార్, ఉస్మాన్,భిక్షపతి,నరేష్ భాస్కర్,శేఖర్ నాగరాజ్,విజయ్ మధు, మధు ప్రశాంత్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ఆర్కైవ్స్‌లో విజిలెన్స్ తనిఖీలు




**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 5 :** తార్నాక లోని తెలంగాణ స్టేట్ ఆర్కైవ్స్ (తెలంగాణ రాష్ట్ర రాజ్యాభిలేక పరిశోధనాలయం) లో విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. ఆర్కైవ్స్ లో జరుగుతున్న అక్రమాలు, అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ దర్యాప్తునకు ఆదేశాలు జారి చేసిన నేపథ్యంలో సీ విజిలెన్స్ విభాగం దర్యాప్తు చేపట్టింది. మధ్యాహ్నం చేరుకున్న అధికారులు గేట్లు మూసివేసి లోపలి నుంచి తాళాలు వేసి తనిఖీలు చేపట్టారు. రాకపోకలు నిలిపివేసి ఆధారాల కోసం అన్వేసిస్తున్నారు. వలు దస్తావేజులను వారు వరిశీలిస్తున్నారు. రాజ్యాభిలేఖ పరిశోధనాలయంలో కొన్నేళ్లుగా అరాచకాలకు ఆలవాలంగా స మారిందని ఇక్కడి సిబ్బంది పేర్కొంటున్నారు. ఇక్కడ పనిచేసే సిబ్బందితో కొందరు భూకబ్జాదారులతో కుమ్మక్కయి విలువైన పత్రాలను దారి మళ్లిస్తున్నారనే ఆరోపనలు ఉన్నాయి. వాటి స్థానాంలో నకిలీ పత్రాలు చేర్చి, అవే నిజమైనవంటూ రాజముద్ర వేసి మరీ ఇస్తున్నారని తెలిసింది. విలువైన భూములు కబ్జాదారుల పరమయ్యేందుకు న్యాయ వివాదాలకు కారణమవుతున్నాయని చెబుతున్నారు. ఈ సోదాలు రాత్రి వరకు కొనసాగుతున్నాయి. అందులో పాత్రధారులైన అవినీతి ఉద్యోగుల వివరాలు తెలియాల్సి ఉంది.

## తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన నాచారం పోలీసులు

**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 5..** ఇంటి నుంచి తప్పిపోయిన ఓ బాలికను రక్షించి కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది ఎస్ఐ మైబెల్లి కథనం ప్రకారం. ఒడిస్సా కు చెందిన సనంత సాహూ భార్య సవిత బీహార నాచారం బాబా నగర్ లో ఉంటున్నారు. గురువారం సాయంత్రం వారు ఇంటి నుంచి బయటకు వెళ్లారు. వారి కూతురు సుమిత్ర సాహూ(4) ఇంటి ముందు ఆడుకుంటూ రోడ్డు వెంబడి వెళుతుండగా స్థానికులు చూసి పోలీసులకు పాపను అప్పగించారు. దీంతో పోలీసులు చిన్నారి తల్లిదండ్రుల ఆచూకీ తెలుసుకొని వారికి అప్పగించారు. పాప తప్పిపోయిన కొద్ది గంటల్లోనే తమ వద్దకు చేరుకోవడంతో వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.




## మొక్కలు నాటిన వాసవి క్లబ్ సభ్యులు




**కోదాడ జూన్ 5 (సాక్ష్యం)** వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భముగా కోదాడ బాయ్స్ హైస్కూల్ లో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షుడు సేకు శ్రీనివాసరావు,సెక్రటరీ పత్తి నరేందర్,కోశాధికారి వెంపటి ప్రసాద్, ఆర్ సి బెలిదే భరత్ ,ఐపీసీ పబ్బా గీతాదేవి - వెంకటేశ్వర్లు, డీపీసీ ఇమ్మడి సతీష్ బాబు, జడ్ సి వంగవీటి నాగరాజు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు వెంపటి నాగలక్ష్మి- వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణాన్ని రక్షించడానికి సోషల్ వాయిస్

## ఫౌండేషన్ గొప్ప కార్యక్రమాన్ని ప్రయాణించింది

– తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య




**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లా కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం రోజున మంగళంపల్లి రాజు అధ్యక్షతన సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య పాల్గొని మొక్క నాటాడు. ఈ సందర్భంగా రాజయ్య గారు మాట్లాడుతూ సోషల్ వాయిస్ ఫౌండేషన్ మొదటి కార్యక్రమం మొక్క నాటి ప్రయాణించడం ఎంతో సంతోషదాయకం అని, మంగళంపల్లి సారధ్యంలో ఫౌండేషన్ గొప్పగా ఏదుతుందని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు భాగ్యలక్ష్మి, ఎస్ ఎం ఆర్ గార్డెన్స్ చైర్మన్ రాంరెడ్డి, కర్ణాకర్, వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నల్లా రాహుల్, జె ఏ సినాయకులు తుంగ కౌశిక్, శ్రీహరి, చిటుకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు..

### ఘనంగా లింగంపల్లి

## చిరంజీవి జన్మదిన వేడుక





**మిర్యాలగూడ డివిజన్ జూన్ 05 (సాక్ష్యం న్యూస్ )** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డలో బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు మాజీ కౌన్సిలర్ కుర్ర చైతన్య ఆధ్వర్యంలో శాలువాలు పూలదండలతో ఘనంగా బారి కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సౌమ్యుడు ప్రజల మనిషి ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ తోడై ఉండే చిరంజీవి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుతున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో కాతోజు వినోదు, వంశీ, మచ్చ రవి, నూనె రవి, బంటు మని, నక్క అనిల్, పెరుమాళ్ళ మధు, లలిత, దాసరాజు జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచపర్యావరణదినోత్సవం సందర్బంగా అమ్మ పేరుతో ఒక మొక్క నాటిన పోతగాని గోపాల్ గౌడ్

**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 5...** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు జూన్ 5 నుండి ఆగష్టు 15 వరకు ప్రతి ఒక్కరూ తమ మాతృమూర్తి పేరిట ఒక మొక్క నాటి, దాన్ని పరిరక్షిస్తూ, పర్యావరణానాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో పార్టీ ఆదేశాల మేరకు నేను సైతం ఒక మొక్కను నాటినని చెప్పారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మున్సిపల్ కమిషనర్ రమాదేవి





**కోదాడ జూన్ 5 (సాక్ష్యం)** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. గురువారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వందరోజుల ప్రణాళిక అమలులో భాగంగా పట్టణంలోని 14 వ వార్డు శ్రీరామ నగర్ లో ఉమెన్ ఫర్ ట్రీ వనమహోత్సవంలో మహిళలకు మొక్కలను పంపిణీ చేసి అనంతరం నాటి మాట్లాడారు. అనంతరం వార్డులో డ్రైనేజీల వద్ద దోమల మందును పిచికారి చేయించి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ను ప్రారంభించి పరిశీలించారు. మున్సిపల్ ఇంజనీర్ సాయి లక్ష్మి, ఏ ఈ అంజలి, ఎస్సై సురేష్, ఈఈ భవాని, వెంకన్న, వార్డు ప్రజలు బొలిశెట్టి కృష్ణయ్య, నాగమల్లేశ్వరి, ఆర్పి మమత పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలను నాటిన సేవా పరమో ధర్మ సంస్థ




**అల్వాల్ జూన్ 5 (సాక్ష్యం న్యూస్)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అల్వాల్ చెరువు కట్ట పైన సేవ పరమో ధర్మం సమస్త వ్యవస్థాపకుడు విజయ్ కుమార్ గైక్వాడ్, డి ఆర్ టి వి న్యూస్ ఛానల్ స్టేట్ కోఆర్డినేటర్ మేడ మల్లేశం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సేవ పరమో ధర్మ సమస్త సభ్యులు నర్సింగరావు, రహమతుల్లా, అభిలాష్, నాయర్, రమేష్ సింగ్, ప్రతిభా రావు, ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు సిరిసిల్ల నుండి సుమలత పాల్గొన్నారు. అల్వాల్ సీనియర్ సిటిజన్స్ సభ్యులు (రాబిన్ హుడ్ )సభ్యులు బ్రహ్మచారి, వెంకటనారాయణ, బిక్షపతి, జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ కుటుంబాని పరామర్శించిన ఎమ్మెల్యే





**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలో ని పిలుట్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ నాయిని దామోదర్ రెడ్డి నిన్న సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. అతని మరణ వార్త తెలుసుకొని పిలుట్ల స్వగృహానికి చేరుకొని ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి మనోధైర్యం కల్పించారు ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మా తాజా మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ యాద గౌడ్ తాజా మాజీ సర్పంచ్ పెద్దపులి రవి చింత స్వామి శేఖర్ గౌడ్ పిల్లి శివకుమార్ వినోద్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో సత్తా చాటిన బాక్సింగ్ విజేతలకు అభినందనలు



**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 5...** తార్నాక డివిజన్ లాలాపేటలోని ప్రొ జయశంకర్ స్టేడియంలో గత కొంత కాలంగా దాసాజి విజయభాస్కర్ బాక్సింగ్ అకాడమీ ఆధ్వర్యంలో అవినాష్ కోచ్ బాక్సింగ్లో శిక్షణ ఇస్తున్నారు. లాలాపేటకు చెందిన పలువురు బాక్సింగ్ క్రీడాకారులు ఇటీవల మంచిర్యాలలో జరిగిన టైసన్ కప్ తెలంగాణ స్టేట్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచారు. ఇందులో పి. కార్తీక్, స్టాలీన్, రోహన్, ధీరజ్లు గోల్డ్ మెడల్స్ సాధించగా ధనుష్ సిల్వర్ మెడల్, లక్కీ, విప్లవ్ల బ్రాంజ్ మెడలు సాధించారు. జీహెచ్ఎంసీ సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా మారెడుపల్లి గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో బాక్సింగ్ విజేతలైన క్రీడాకాలను డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్రెడ్డి, జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ అధికారులు ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు.

### అమెరికా పర్యటన ముగించుకొని

## హైదరాబాద్ చేరుకున్న ఎమ్మెల్యే పల్లాకి ఘన స్వాగతం

**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇటీవల అమెరికాలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో పాల్గొని తిరిగి గురువారం రాత్రి స్వదేశానికి చేరుకున్నారు. హైద రాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఆయన అడుగు పెట్టగానే, జనగామ నియోజకవర్గానికి చెందిన పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అమెరికాలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన సభ విశేష స్పందన తెచ్చుకుందన్నారు. తెలంగాణ అభి వృద్ధి మార్గాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో ఇది మైలురాయిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.



## బక్రీదు పండుగను ప్రశాంతంగా సజావుగా నిర్వహించుకుందాం

– అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 5 (సాక్ష్యం న్యూస్)** బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరం సహకారం అందించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో బక్రీద్ పండగను పురస్కరించుకొని అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మచారి,లతో కలిసి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ముస్లిం సోదరులతో హిందువులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గోవధ నిషేధంగా పేర్కొన్నారు. గోమాతను పరిరక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి వివాదాలు వచ్చిన పరిష్కరించుకోవాలి కానీ వివాదాలకు చోటియ్యరాదన్నారు. పోలీస్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేపడుతుందని చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని గోవులను రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పండుగను పురస్కరించుకొని మాంసపు విక్రయాల వద్ద మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య మెరుగు కు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో బక్రీదు పండుగను విజయవంతంగా నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరి సహకారం ఉండాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ తిరుపతిరావు, పశువైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, ఆర్డీవో సాయి చరణ్, మున్సిపల్ కమిషనర్లు తొర్రూరు డోర్నకల్ మరిపేడ పి శాంత కుమార్, నరేష్ రెడ్డి, ఉదయ్, సంబంధిత మైనారిటీ అధికారులు పాల్గొన్నారు.

## బాల పురస్కార్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబాబాద్, ప్రతినిధి జూన్.05 (సాక్ష్యం న్యూస్)** ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులు 2025 ఎంపికకు



దరఖాస్తులు చేసుకునేందుకు జూలై 31వ తేది వరుకు గడువు ఉందని జిల్లా సంక్షేమ అధికారి ధనమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల బాలికలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 5 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలు అర్హులని తెలిపారు. నూతన సృజనాత్మక ఆవిష్కరణలు, పర్యావరణం, సామాజిక సేవ, క్రీడలు, కళలు, సాంస్కృతిక కళలు తదితర వాటిలో ప్రావీణ్యం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు https:///awards.gov.in వెబ్ సైట్ నందు గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## రేషన్ షాపును సందర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 05(సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని చిల్లంచర్ల గ్రామంలోని రేషన్ దుకాణాలను సందడించారు. అనంతరం విలేకరుల సమావేశంలో గాదె రాంబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వం భాగం ప్రతి వ్యక్తికి5 కేజీలు ఇస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది మేమే సన్న బియ్యం అంటూ ప్రచారం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఒక వ్యక్తికి ఒక కేజీ మాత్రమే ఇస్తుంది కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పేరు చెప్పుకుంటూ రాజకీయ సబ్బం గడుపు కోవటం సిగ్గు చేటు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉచిత హామీలిచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు ఆడపిల్ల పెళ్ళికి తులం బంగారం, వృద్ధాప్య పింఛను 4 వేలు, రైతుబంధు, రైతు రుణమాఫీ, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలు ఇచ్చింది కానీ ఇప్పటివరకు ఏదీ కాలేదు , చెప్పుకుంటూ పోతే మీ కాంగ్రెస్ పార్టీ చరిత్ర చీమలు పుట్టలాగ ఉంటుంది. మరిపెడ మండలంలోని బిజెపి కార్యకర్తలు ప్రతి రేషన్ దుకాణాలకు సందర్శించి ప్రజలకు సన్నబియ్యం ఇచ్చేది బిజెపి ప్రభుత్వం అని చెప్పాలి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మొద్దని రాష్ట్ర బిజెపి నాయకులు గాదె రాంబాబు కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు, పంపిణీ

మరిపెడ మున్సిపాలిటీ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 05 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో 15వ వార్డు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు, పంపిణీ చేసిన మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ ఏకలవ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాటోత్ లక్ష్మణ్ నాయక్, రవి నాయక్, నవీన్ నాయక్ సురేష్ నాయక్, గోపాలకృష్ణ, ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ డివిజన్ జూన్ 05 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి అంకమ్మతల్లి గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





## దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**మిర్యాలగూడ డివిజన్ జూన్ 05 సాక్ష్యం న్యూస్)** శ్రీ శ్రీ శ్రీ తిరుపతంబ ,గోపయ్య సమేత, విఘ్నేశ్వర ఆలయాల ప్రారంబొత్సవ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామములో శ్రీ శ్రీ శ్రీ తిరుపతంబ ,గోపయ్య సమేత, విఘ్నేశ్వర ఆలయాల ప్రారంబొత్సవ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమములో చిర్ర మల్లయ్య యాదవ్,స్బురధర్ రెడ్డి, పేరాల కృపాకర్ రావు, గుర్వ రావు, పల్లా బిక్షం, బి ఆరె స్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు అండగా నిలబడి, వారికి నిలువ నీడ ఇవ్వాలన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం

– మెదక్ నియోజకవర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 5 జూన్** గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ మాణిక్యం, డిపిఓ యాదయ్య, అన్ని మండలాల ఎంపీడీవోలు పంచాయతీ సెక్రెటరీ, ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులతో కలిసి మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికి నిలువ నీడను కల్పించాలని గొప్ప ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు. దశలవారీగా లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతా యన్నారు. ఈ పథకంలో భాగంగా నిరుపేదలైన అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు అనుగుణంగా ప్రతి మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ప్రభుత్వం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిందన్నారు. లిమాట నిలబెట్టుకున్న



ప్రభుత్వంలికాంగ్రెస్ ప్రభుత్వమని శాసనసభ్యులుగా గెలిచి 14 నెలల్లోనే నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించామన్నారు. నియోజకవర్గంలో విద్యా వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ క్షేత్రస్థాయిలో సదుపాయాలు కల్పిస్తూ ప్రజలలో మమేకమై పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు గాను ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని ఇల్లు నిర్మించుకునే వారు ఇంటి నిర్మాణ సామాగ్రిని ఒకేసారి కొనుగోలు చేస్తే ఖర్చు తగ్గించుకోవచ్చు అన్నారు. మేస్త్రీలను కూడా స్థానికంగా ఆయా గ్రామంలో ఉన్నవారినే ఎంపిక చేసుకుంటే ఖర్చు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. అదేవిధంగా ఇంటి నిర్మాణంలో కావలసిన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు ప్రొసిడింగ్ పత్రం పొందినవారు వెంటనే పంచాయతీ సెక్రెటరీ సంప్రదించి మార్కింగ్ ముగ్గు పోసుకొని బేస్మెంట్ ప్రారంభించాలన్నారు. బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ స్థాయి దాటిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయ్యాక రూ. 2 లక్షలు, మొత్తం పనులు పూర్తయ్యాక మిగిలిన లక్ష రూపాయలతో కలిపి ఇలా మొత్తం రూ. 5 లక్షలను ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల జూన్ 05 (సాక్ష్యం న్యూస్)** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. గురువారం ధరూర్ మండలం అల్వాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనులను,క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇండ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలకు విడతల వారిగా 5 లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం నిధులు అందిస్తున్నందున లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాల్సిందిగా ఆదేశించారు. తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణ విధానాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. ఇళ్ల నిర్మాణం 400 నుంచి 600 చ.అ.లోపు నాణ్యతతో, తక్కువ వ్యయంతో పూర్తి చేయాలనీ, లబ్ధిదారులకు సరళమైన డిజైన్, నిర్మించాలన్నారు. ప్రజలు మట్టి సమస్యను ప్రస్తావించిన నేపథ్యంలో, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి అవసరమైన కేవలం మట్టిని స్వంత భూమిలో నుంచి తవ్వించుకోవడానికి ఎవరికెవరికీ మట్టి అవసరమో వారి జాబితాను తహసీల్దార్‌కు సమర్పించాలని, వాటికి



సంబంధించిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో 32 బేస్‌మెంట్ దశలో,2 రూఫ్ లెవెల్ దశలో ఉన్నాయని తెలిపారు. 21మంది లబ్ధిదారులకు మొదటి విడతగా లక్ష రూపాయల నిధులు విడుదలయ్యాయని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్మాణ దశలను బట్టి దశల వారీగా లబ్ధిదారులకు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, హౌసింగ్ డి.ఈ నరేందర్, ఎ.ఈ ప్రకాష్, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు త్వరగా ప్రారంభించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 05 (సాక్ష్యం న్యూస్)** వనపర్తి పట్టణం నుండి వెళ్లే పాన్గల్ పెబ్బేర్ రోడ్డు విస్తరణ పనులు త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ తన చాంబర్లో రోడ్డు విస్తరణ పనులపై సమీక్ష నిర్వహించారు. పానగల్ రోడ్డు కు సంబంధించి మొత్తము ఎంత మంది స్థలాలు కోల్పోతున్నారు వారికి ఇప్పటి వరకు అందజేసిన సహకారం పై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. పానగల్ రోడ్డు విస్తరణకు సంబంధించి 63 మంది స్థలాలు కొంత వరకు కోల్పోతున్నారని అందులో ఇప్పటికే 22 మందికి రెండు పడకల ఇళ్లు కేటాయించినట్లు మున్సిపల్ కమిషనర్ వివరించారు. కొత్తగా మరో 18 మంది డబుల్ బెడ్ రూమ్ అడుగుచున్నారని, 24 మంది ప్లాట్ అడుగుచున్నట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇందులో 8 మందికి పూర్తిగా స్థలం కోల్పోతున్న వారు ఉన్నట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్ కొంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, లేదా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని, మిగిలిన వారికి టి.డి.ఆర్. బాండ్లు ఇవ్వడం జరుగుతోందన్నారు. పెబ్బేరు రోడ్డు పై మాట్లాడుతూ 80 ఫీట్ల రోడ్డుకు కొలతలు తీసుకోవాలని, స్థలం కోల్పోతున్న వారికి టి.డి.ఆర్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండవ దఫా నోటీసులు జారి చేసి పనులు త్వరగా ప్రారంభించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎ.ఈ పావని, ఇతర మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి ద్వారా పోలీసులకు గుర్తింపుతో పాటు విధులపట్ల ఉత్సాహం వస్తుంది

– జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు

ఏఎస్సై నుండీ ఎస్ఐగా పదోన్నతి పొందిన అధికారికి అభినందన



**గద్వాల జూన్ 05 (సాక్ష్యం న్యూస్)** జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తు ఏఎస్సై నుండి ఎస్.ఐ గా పదోన్నతి పొందిన ఏం.వెంకటేష్ గౌడ్ ను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపుతో పాటు,విధుల పట్ల మరింత ఉత్సాహం వస్తుందని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకాన్ని,గౌరవాన్ని పెంచే విధంగా కృషి చెయ్యాలని అన్నారు.

## పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 05 (సాక్ష్యం న్యూస్)** వనపర్తి పట్టణంలో పెండింగ్ లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ తన చాంబర్ లో పట్టణంలోని పెండింగ్ అభివృద్ధి పనులపై మున్సిపల్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో కమిషన్ నిర్వహించారు. పట్టణంలో ఇప్పటికే నిధులు మంజూరై పనులు పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లను ఆదేశించారు. కళాభవన్, మినీ ట్యాంక్ బండ్, అమ్మ చెరువు, నల్లచెరువు అభివృద్ధి పనులను త్వరగా చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలో చేపట్టాల్సిన డ్రైనేజీలు, చిట్యాల రోడ్డు, అప్పాయిపల్లి రోడ్డు తదితర పనుల పురోగతిపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరగా పూర్తిచేసి విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ డిఈ శ్రీనివాస్, ఎఈ తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.



# వార్మప్ మ్యాచ్‌లో రికెల్టన్ అర్ధశతకం

2025లో మెరిసిన ముంబై ఇండియన్స్ ఆటగాడు ర్యాన్ రికెల్టన్, ఇప్పుడు %×జజ% వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (%ఔజ%) ఫైనల్ 2025కి ముందు జింబాబ్వేతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో అద్భుతంగా అర్ధశతకం సాధించి ప్రోటీస్ జట్టుకు అతను ఎంత కీలకమో మరోసారి రుజువు చేశాడు. ఐపీఎల్‌లో తొలి సీజన్‌నే ఆడుతూ ₹1 కోటి విలువైన రిక్రూట్‌గా ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ ఆర్డర్‌ను నడిపించిన రికెల్టన్, మొత్తం 14 మ్యాచ్‌లలో 388 పరుగులు చేసి మూడు అర్ధశతకాలు సాధించాడు. అత్యధికంగా 62లి స్కోరు నమోదు చేసిన ఈ ఎడమచేతి ఆటగాడు, 30 సగటుతో 150 స్ట్రైక్ రేట్‌తో ఆటను చక్కగా మలచాడు. ఈ %౹గూ% ఫామ్‌ను కొనసాగిస్తూ, లార్డ్స్‌లో జింబాబ్వేపై జరిగిన వార్మప్ మ్యాచ్‌లో కూడా అర్ధశతకంతో మెరిశాడు. ప్రారంభ ప్రారంభంలో క్యాచ్ డ్రాప్ అయినా, ఆ ఆనందాన్ని సద్వినియోగం చేసుకున్న రికెల్టన్ 62 పరుగులతో తన నైపుణ్యంతో సమర్థించుకున్నాడు. 28 ఏళ్ల ఈ యువ ఆటగాడు ఇప్పుడు లార్డ్స్‌లో జరగబోయే %ఔజ% ఫైనల్‌కి దక్షిణాఫ్రికా కంపెనీ ఓపెనర్‌గా భారీ బాధ్యతను భుజాలపై వేసుకుంటున్నాడు. జూన్ 11 నుంచి ఆస్ట్రేలియాతో ప్రారంభమయ్యే ఈ పలు ఆశల పోరులో ప్రోటీస్ తమ తొలి టైటిల్ గెలవాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఆస్ట్రేలియా గత సారి భారత్‌ను ఓడించి టైటిల్ గెలుచుకున్న నేపథ్యంలో, టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతో బరిలోకి దిగుతోంది. దక్షిణాఫ్రికా తన తుది సన్నాహకాల్లో భాగంగా క్రికెట్ దిగ్గజం స్టువర్ట్ బ్రాడ్‌ను కన్సల్టెంట్‌గా నియమించింది. 2023లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పిన బ్రాడ్, జూన్ 9న లార్డ్స్ వేదికగా ప్రోటీస్ శిక్షణ శిబిరానికి హాజరయ్యే విధంగా ఏర్పాట్లు జరిగాయి. అతని విలువైన అనుభవం, ముఖ్యంగా టెస్ట్ ఫార్మాట్‌లో 600కి పైగా వికెట్లు తీసిన బ్యాక్‌గ్రౌండ్ దృష్ట్యా, కెప్టెన్ టెంబా బావుమా సారథ్యంలో ఆస్ట్రేలియాపై విజయాన్ని సాధించేందుకు కీలకంగా మారనుంది. ఈలా %౹గూ%లో మంచి ఫామ్‌తో రికెల్టన్, అలాగే బ్రాడ్ వంటి అనుభవజ్ఞుల మద్దతుతో ఫైనల్‌లో దక్షిణాఫ్రికా జట్టు తన స్థాయిని చాటేందుకు సిద్ధమవుతోంది.




# నచ్చితే గుండెల్లో పెట్టుకుని పూజించుకోండి..

11 మందిని బలితీసుకున్న బెంగుళూరు తొక్కిసలాట.. మనకేమని సందేశం ఇచ్చినట్టు..? పదేళ్లయినా నిండని పసివాడు మృతదేహమై కనిపిస్తే అతడి కుటుంబానికి ఎదురయ్యే దుఃఖానికి ఏమని ఖరీదు కట్టగలం..? విజయోత్సవాలు కాస్తా విషాదాంతాలుగా మారడాన్ని, అభిమానాలే ఆయుష్షు తీసుకోవడాన్ని ఏమని అర్థం చేసుకోగలం..?అహ్మదాబాద్‌లో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ గెలిచి.. టైటిల్ కొట్టి.. అదే జోష్‌లో ట్రోఫీ నెత్తిన పెట్టుకుని తొలిసారి బెంగళూరుకు వచ్చిన ఆర్సీబీ టీమ్‌కి సన్మాన కార్యక్రమం.. వేదిక బెంగళూరు చిన్నస్వామి స్టేడియం. చివరికది పెను విషాదంగా మారి 11 మంది అభిమానుల సంతాప సభ ఔతుందని ఎవరనుకున్నారు? 50 మంది స్ట్రెచర్ల మీద ఆస్పత్రికి తరలివెళ్తారని ఎవరనుకున్నారు?ఎన్నో పరాభవాలు చూశాక%౹ా% 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత తమ అభిమాన జట్టు టైటిల్ కొట్టిందంటే ఆ కిక్కే వేరు. సెలబ్రేట్ చేసుకుని తీరాల్సిన సంబరమే అది.

కానీ.. అక్కడుండాల్సిన కనీస విచక్షణ ఏమైనట్టు? గేట్లు బద్దలయ్యేలా దూసుకెళ్లి లాఠీచార్జికి సైతం లొంగనంత సాహసం ఎవరు చేయమన్నట్టు? ఒక్కో మృతుడి కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది కన్నడ ప్రభుత్వం. పరిహారాలెలాగూ వస్తాయి.. పోయిన ప్రాణాలు తిరిగి రావుగా?సినిమా రిలీజులు కూడా అభిమానుల చావును కోరుకుంటే దాన్నేమనాలి? తమ ఆరాధ్య నటుడి సినిమా ఫస్ట్‌డే ఫస్ట్ షో చూద్దామని ఆశపడ్డ ఒక చిన్నోడు, తొక్కిసలాటకు చిక్కి, ఇప్పుడు జీవచ్ఛవంలా మారాడు. మొన్నీమధ్యే బిగ్‌బాస్ ఫేమ్ ఒకరు టైటిల్ గెల్చుకున్న ఆనందంలో ఊరేగింపు చేసుకుంటే అతగాడి అభిమానుల ఓవరాక్షన్ మిగతావాళ్లకు ప్రాణాంతకంగా మారింది. అతిభక్తితో మితిమీరిన విశ్వాసాలతో స్వామీజీల ఆశీర్వాదాల కోసం ఎగబడ్డప్పుడు కూడా తొక్కిసలాట ట్రాజెడీలే క్లయిమాక్సులౌతాయి. రాజకీయ పార్టీల ప్రచార సభలకు, సినిమా ఆడియో ఫంక్షన్లకు వెళ్లి

తిరిగొస్తున్నప్పుడు రోడ్డుప్రమాదాల్లో పోయే ప్రాణాలు కూడా విలువ కట్టలేనివే!సినిమా సెలబ్రిటీలు, క్రికెటర్లు అంటే ఎందుకంత మోజు? ఎదురుగా లక్షలాది మంది కనిపిస్తున్నా చంటిపిల్లలు, కుక్కపిల్లలతో వస్తారా? క్రికెట్‌ను క్రికెట్‌లాగే చూడాలి. కిక్కు కావాలంటే కేరింతలు కొట్టాలి.. అల్లరి చేయాలి. అంతేగానీ అర్ధరాత్రి అపరాత్రీ చూసుకోకుండా ఎగేసుకుంటూ పోతే ఇదిగో ఇవేగా పర్యవసానాలు?ఇలా వెర్రెక్కిపోయే పిచ్చి అభిమానుల్లో ఎదిగీ ఎదగని కుర్రాళ్లున్నట్టే%౹ా% బాగా చదువుకున్నవాళ్లు, అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసేవాళ్లు కూడా ఉండడం ఒక విషాదం. మనం ఇలా పిచ్చిగా అభిమానించడం వల్లే వాళ్ల పాపులారిటీలు పెరిగి సెలబ్రిటీలౌతారు. అభిమాన హీరోల ప్రతీ మూమెంట్‌ను సెలబ్రేట్ చేసుకోబోయి మనమే ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నాం. మన అత్యుత్సాహాలే మన పాలిట మృత్యువులౌతున్నాయా..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.



## మాస్టర్ బ్లాస్టర్ జట్టుకు కెప్టెన్ గా జితేష్ శర్మ

ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు తొలి టైటిల్ అందించిన వికెట్ కీపర్ కం బ్యాటర్ జితేష్ శర్మ ఇప్పుడు తన హెూం గ్రౌండ్ లో సంచలనం క్రియేట్ చేసేందుకు రెడీ అయ్యాడు. జితేష్ శర్మ విదర్భ ప్రొ టీ20 లీగ్ 2025లో నీకూ మాస్టర్ బ్లాస్టర్ జట్టుకు కెప్టెన్ గా ఆడనున్నాడు. నాగ్ పూర్ లోని వీసీఏ స్టేడియం, జమ్తాలో జూన్ 5 నుంచి 15 వరకు జరిగే ఈ లీగ్ లో 6గురు పురుషుల జట్టు, మూడు మహిళల జట్టు పాల్గొంటాయి. ఐపీఎల్ 2025లో 261రన్ 176.35 స్ట్రైక్ రేట్ తో ఫినిషర్ గా రాణించిన జితేష్, విదర్భ లీగ్ లో కూడా తన ఫామ్ ను కొనసాగించేందుకు సిద్ధమవుతున్నవాడు. మాస్టర్ బ్లాస్టర్ జట్టుకు నాయకత్వం వహిస్తాడు. సంజయ్ రామస్వామి ఈ జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. జితేష్‌కు ఇప్పటికే కెప్టెన్సీ అనుభవం ఉంది. ఐపిఎల్‌లో పంజాబ్ కింగ్స్, ఆర్‌సిబిలకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.జితేష్ శర్మ జట్టు జూన్ 6న %చీజుజూ% మాస్టర్ బ్లాస్టర్ లీగ్‌లో భారత్ రేంజర్స్‌తో తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:45 గంటలకు ప్రారంభమవుతుంది. విదర్భ ప్రో %ు%20 లీగ్ ప్రారంభ మ్యాచ్‌లో, పగారియా స్ట్రైకర్స్ నాగ్‌పూర్ టైటాన్స్‌తో తలపడనుంది. జితేష్ శర్మ మంచి ఫామ్‌లో ఉన్నాడు. %౹గూ% 2025లో బాగా రాణించాడు. %౹గూ%లో 15 మ్యాచ్‌ల్లో 261 పరుగులు చేశాడు. లక్నో సూపర్ జెయింట్స్‌పై 33 బంతుల్లో 85 పరుగులు చేశాడు, అందులో 8 ఫోర్లు, 6 సిక్సర్లు ఉన్నాయి. అతని కారణంగానే జట్టు మ్యాచ్ గెలవగలిగింది. దీనితో పాటు, ఫైనల్‌లో జితేష్ 10 బంతుల్లో 24 పరుగులు కూడా చేశాడు. ముఖ్యమైన సందర్భాలలో అతను ఉపయోగకరమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు.జితేష్ శర్మ వంటి నాయకులు జట్టుకు మార్గనిర్దేశం చేయడం మాకు గర్వకారణమని, ప్రేరణ, పోటీ, కొత్త హీరోలతో నిండిన సీజన్ కోసం మేము ఎదురు చూస్తున్నామని %చీజుజూ% మాస్టర్ బ్లాస్టర్స్ యజమాని ఆనంద్ జైస్వాల్ అన్నారు. విదర్భ ప్రో %ు%20 లీగ్ జియో సినిమా, ఫ్యాన్‌కోడ్, వేవ్స్‌లో ప్రత్యక్ష ప్రసారం కోసం అందుబాటులో ఉంటుంది. అభిమానులు %ణణ% స్పోర్ట్స్‌లో కూడా మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారంలో చూడవచ్చు.

## సీఎం, డిప్యూటీ సీఎంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు!

18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఆర్సీబీ ట్రోఫీ గెలిచింది. దీంతో బెంగళూరులోని విధాన సౌధా, చిన్నస్వామి స్టేడియంలో వేడుకలు నిర్వహించారు. ఈ సెలబ్రేషన్స్ చూసేందుకు ఆర్సీబీ అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఈ విజయోత్సవం విషాదంగా మారింది. స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించారు. ఈ భయంకరమైన విషాదం నేపథ్యంలో ఇప్పటివరకు ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాలేదు. సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , డీకే శివకుమార్ సహా కెఎస్సిఎ అధికారులపై కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రజల్లో ఉన్న ఎమోషన్‌ను రాజకీయ లబ్ధి కోసం వాడుకునేందుకు విధాన సౌధ ముందు %=జదీ% ఆటగాళ్లను సత్కరించడం, చిన్నస్వామి స్టేడియంలో వారి విజయాన్ని జరుపుకోవాలనే తొందరపాటు నిర్ణయం, సరైన భద్రతను నిర్లక్ష్యం చేయడం వలన సుమారు 11 మంది మరణించారు.30 మందికి పైగా గాయపడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషాదానికి కారణమైన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప



ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ బోర్డు ఆఫీస్ బేరర్లు మరియు ఇతరులపై భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 106 కింద కేసు నమోదు చేసి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. తొక్కిసలాట విషాదం నేపథ్యంలో న్యాయవాది నటరాజ శర్మ కూడా ఈరోజు మధ్యాహ్నం 12.30 గంటలకు విధానసౌధ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నారు.ఈ కేసుకు సంబంధించి బెంగళూరులో హెూంమంత్రి డాక్టర్ జి. పరమేశ్వర ఒక ప్రకటన చేస్తూ తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించిందని ఆయన అన్నారు. ఈ తొక్కిసలాటలో ఇప్పటివరకు 11 మంది మరణించారు. ఈ ఘటనలో 56 మంది గాయపడి చికిత్స పొందుతున్నారు. వీరిలో 46 మంది చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యారు. మిగిలిన 10 మందికి చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

## బెంగళూరు తొక్కిసలాటకు కారణం ఆ ప్రచారమేనా?

ఐపీఎల్ 2025 ట్రోఫీ గెలిచిన మరుసటి రోజు బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీతో పాటు భారీ సన్మానం ఏర్పాటు చేసింది. అయితే తొక్కిసలాట జరిగి భారీగా ప్రాణనష్టం జరగడంతో ఇది కాస్తా రసాభాసగా మారింది. 11 మంది ప్రాణాలు తీసిన ఈ ఘటనకు కారకులెవరు, పోలీసులా లేక ప్రభుత్వమా లేక ఆర్సీబీ యాజమాన్యమా..అసలేం జరిగింది. ఐపీఎల్ 2025 ట్రోఫీని 18 ఏళ్ల నిరీక్షణ అనంతరం ఎట్టకేలకు ఆర్సీబీ గెల్చుకుంది. దాంతో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ భారీ సన్మాన సభ ఏర్పాటు చేసింది. తమ అభిమాన క్రికెటర్లను చూసేందుకు లక్షలాదిగా అభిమానులు స్టేడియంకు పోటెత్తారు. దాంతో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోగా మరో 50 మందికి గాయాలయ్యాయి. ఇంతటి విషాదానికి కారణాలేంటని ప్రశ్నించుకుంటే చాలానే విన్పిస్తున్నాయి.



ముఖ్యంగా ఓ ఫేక్ ప్రచారం కూడా తొక్కిసలాటకు కారణంగా తెలుస్తోంది. అంతేకాకుండా ఆటగాళ్లతో బస్ పరేడ్ రద్దు కావడం కూడా ఓ కారణం కావచ్చని అంచనా. వాస్తవానికి బెంగళూరు విధాన సౌధ నుంచి స్టేడియం వరకు ఓపెన్ బస్ పరేడ్ ఉంటుందని ఆర్సీబీ ప్రకటించింది. అయితే వర్షం కారణంగా పరేడ్ రద్దయింది. దాంతో అభిమాన ఆటగాళ్లను ఎలాగైనా చూడాలనే కోరికతో స్టేడియంకు పోటెత్తారు. బెంగళూరు చిన్నస్వామి స్టేడియం సామర్థ్యం కేవలం 35 వేలు. కానీ దాదాపు 3 లక్షల మంది చేరుకుని ఉంటారని అంచనా. ఈ స్టేడియంకు మొత్తం 13 గేట్లు ఉంటే 9, 10 గేట్లను బెంగళూరు క్రికెట్ అసోసియేషన్‌కు రిజర్వ్ చేశారు. ఇక 5,6,7 గేట్ల నుంచి ఎంట్రీ ఇచ్చారు. 7వ నెంబర్ గేట్ నుంచి ఆటగాళ్ల వ్యూ బాగా కన్పిస్తుంది. దాంతో అభిమానులంతా అదే గేట్ కు చేరుకున్నారు. కేవలం పాస్ ఉన్నవారికే అనుమతి ఉంటుంది. కానీ ఫ్రీ పాస్ లేదా ఫ్రీ టికెట్స్ ప్రచారం జరగడంతో అందరూ వాటికోసం పోటెత్తారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగింది. బస్ పరేడ్ కోసం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్టేడియంకు రానున్న సీఎం సిద్ధరామయ్య , ఇతర ప్రభుత్వ పెద్దలకు ఏర్పాట్లలో పోలీసులు ఉండిపోయారు. ఫలితంగా స్టేడియం వల్ల 5 వేల మంది పోలీసులే ఉన్నారు. ఫ్రీ టికెట్ల ప్రచారం, పరేడ్ రద్దు కావడంతో భారీగా అభిమానులు స్టేడియంకు పోటెత్తారు. అంచనాకు మించిన జనం కావడంతో పోలీసులు నియంత్రించలేకపోయారు. స్టేడియం గేట్లు కూడా చిన్నవి కావడంతో తొక్కిసలాట తప్పలేదు. మొత్తంగా పరిశీలిస్తే తొక్కిసలాటకు కారణాల్లో ఆర్సీబీ యాజమాన్యం లోపం కూడా కన్పిస్తోంది. అటు ప్రభుత్వం కూడా అభిమానుల రద్దీని అంచనా వేయడంలో విఫలమై తక్కువ బందోబస్తు ఏర్పాటు చేసింది.

## చరిత్ర సృష్టించిన నొవాక్ జకోవిచ్..!

సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్ చరిత్ర సృష్టించాడు. ప్రతిష్టాత్మక ఫ్రెంచ్ ఓపెన్ 2025 టోర్నీలో సెమీఫైనల్ చేరి ఈ ఘనత సాధించిన అతి పెద్ద వయస్కుడిగా నిలిచాడు. బుధవారం జరిగిన పురుషుల క్వార్టర్ ఫైనల్లో 38 ఏళ్ల వయసున్న నొవాక్ జకోవిచ్ 4-6, 6-3, 6-2, 6-4తో ప్రపంచ మూడో ర్యాంకర్ అయిన అలెగ్జాండర్ జ్వెరెవ్(జర్మనీ)ని ఓడించాడు. ఈ విజయంతో



జకోవిచ్ ఫ్రెంచ్ ఓపెన్‌లో 100 విజయాలు పూర్తి చేసుకున్నాడు. రఫెల్ నాదల్ తర్వాత ఆ ఘనత సాధించిన రెండో ఆటగాడిగా జకోవిచ్ నిలిచాడు. అంతేకాకుండా జకోవిచ్‌కు ఇది 51వ గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్. ఇది ఒక కొత్త రికార్డు. మూడు గంటల పాటు హెూరాహెూరీగా సాగిన ఈ మ్యాచ్‌లో జకోవిచ్ ఆరంభంలో ఇబ్బంది పడ్డాడు. తొలి సెట్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన జ్వెరెవ్ 6-4తో సొంతం చేసుకున్నాడు. మొదటి సెట్ కోల్పోయిన తర్వాత జకోవిచ్ తన ఆటను మెరుగుపర్చుకున్నాడు. అద్భుతమైన డ్రాప్ షాట్స్, బలమైన డిఫెన్స్‌తో జ్వెరెవ్‌ను ఇబ్బంది పెట్టాడు. జకోవిచ్ తన అనుభవాన్ని ఉపయోగించి మ్యాచ్‌పై పట్టు సాధించాడు. కీలక సమయాల్లో బ్రేక్ పాయింట్లను మార్చుకోవడంలో విజయం సాధించాడు. ఈ మ్యాచ్‌లో జకోవిచ్ 6 ఏఎస్‌లతో పాటు 42 విన్నర్లు కొట్టాడు. 29 తప్పిదాలు చేసిన జకోవిచ్.. 35 డ్రాప్ షాట్స్ ఆడి 121 పాయింట్స్ సొంతం చేసుకున్నాడు. మరోవైపు జ్వెరెవ్ 4 ఏస్‌లు, 38 విన్నర్స్ కొట్టాడు. 44 అనవసర తప్పిదాలు చేసిన జ్వెరెవ్.. 12 డ్రాప్ షాట్స్ మాత్రమే ఆడి 101 పాయింట్స్ సాధించాడు.సెమీఫైనల్లో ప్రపంచ నెంబర్ వన్, జాన్నిక్ సిన్నర్(ఇటలీ)తో జకోవిచ్ తలపడనున్నాడు. బుధవారమే జరిగిన మరో క్వార్టర్ ఫైనల్లో సిన్నర్ 6-1, 7-5, 6-0 అలెగ్జాండర్ బుబ్లిక్(కజకిస్థాన్)ను చిత్తు చేశాడు. సిన్నర్ ఈ టోర్నీలో ఇప్పటివరకు ఒక్క సెట్ కూడా కోల్పోలేదు. జకోవిచ్, సిన్నర్ మధ్య హెడ్-టు-హెడ్ రికార్డు 4-4తో సమంగా ఉంది. అయితే ఈ ఇద్దరి మధ్య జరిగిన గత మూడు మ్యాచ్‌ల్లో సిన్నర్ గెలవడం గమనార్హం. ఈ క్రమంలోనే సెమీఫైనల్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే మూడు సార్లు ఫ్రెంచ్ ఓపెన్ సాధించిన జకోవిచ్.. 25వ గ్రాండ్ స్లామ్ టైటిల్‌పై కన్నేసాడు. మరో సెమీఫైనల్లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్, ఇటలీకి చెందిన లోరెంజో ముసెట్టి తలపడుతున్నారు.

## ముందే హెచ్చరించిన గౌతమ్ గంభీర్!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజయోత్సవ సంబరాలు విషాదంగా ముగిసాయి. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం బయట చోటు చేసుకున్న తొక్కిసలాటలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది అభిమానులు స్టేడియం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించడంతో తొక్కిలాసట జరిగింది. ఈ అనూహ్య ఘటనతో ఆర్‌సీబీ సంబరం చిన్నబోయింది.%జ%ఐపీఎల్



2014 సీజన్‌లో గౌతమ్ గంభీర్ సారథ్యంలోని కోల్‌కతా నైట్‌రైడర్స్ విజేతగా నిలిచింది. ఈ విజయాన్ని కేకేఆర్ సెలబ్రేట్ చేసుకుంది. ఈడెన్ గార్డెన్స్‌లో విజయోత్సవ వేడుకలు నిర్వహించింది. అయితే ఈ వేడుకల్లో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో అభిమానులు ఈడెన్ గార్డెన్స్‌కు తరలివచ్చారు. అభిమానులను కట్టడి చేసేందుకు పోలీసులు లాఠీ చార్జీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకున్నా.. అభిమానులపై పోలీసులు లాఠి చార్జీ చేయడంపై గంభీర్ ఆవేదనకు గురయ్యాడు. ఈ ఘటనపై హిందూస్తాన్ టైమ్స్ దినపత్రికకు రాసిన కాలమ్‌లో విచారం వ్యక్తం చేశాడు. భవిష్యత్తులో ఇలాంటి వేడుకల్లో పాల్గొనని పేర్కొన్నాడు. 'కేకేఆర్ సన్మాన కార్యక్రమంతో కోల్‌కతా ప్రజలకు కలిగిన అసౌకర్యం పట్ల నేను నిరాశ చెందాను. భారత క్రికెట్ అభిమానులు.. ఈ ఆటకు అత్యంత ముఖ్యమైన వాటాదారులు. కానీ వారిని సరిగ్గా ట్రీట్ చేయలేదు. అమాయకులపై లాఠీ ఛార్జ్ జరిగింది. దేవుడి దయతో కేకేఆర్ టీమ్ ఎన్నో ట్రోఫీలు గెలుస్తుంది. కానీ నేను మాత్రం ఇలాంటి సన్మాన కార్యక్రమాలతో పాటు విజయోత్సవ వేడుకల్లో పాల్గొనను'అని గంభీర్ తన కాలమ్‌లో ప్రస్తావించాడు. తాజాగా ఆర్‌సీబీ విజయోత్స వేడుకల్లో తొక్కిసలాట జరగడంతో గంభీర్‌కు సంబంధించిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. విజయోత్సవ వేడుకలను పూర్తిగా రద్దు చేయాలని నెటిజన్లు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్సీబీ, కేఎస్సీఏ సంతాపం

### రూ.5 లక్షల నష్ట పరిహారం ప్రకటన

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తొలిసారి ఐపీఎల్ కప్ గెలిచిన సందర్భంగా నిర్వహించిన సంబరాలలో మరణించినవారి సంఖ్య 11కి చేరింది. అలాగే 30 మందికి పైగా గాయపడ్డారని అధికార వర్గాలు తెలిపాయి. మంగళవారం రాత్రి ముగిసిన ఫైనల్లో మాజీ రన్నరప్ పంజాబ్ కింగ్స్ పై 6 పరుగుల తేడాతో ఆర్సీబీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ మధ్యాహ్నం.. బెంగళూరుకు సిటీకి చేరుకున్న క్రికెటర్లకు అభిమానులు పెద్దయెత్తున స్వాగతం పలికారు. క్రికెటర్లు చిన్నస్వామి స్టేడియానికి చేరుకున్న క్రమంలో అభిమానులు భారీగా తరలిరావడంతో తొక్కిసలాట చోటు




చేసుకుంది. ఇందులో ప్రాణనష్టం సంభవించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆర్సీబీ ఫ్రాంఛైజీ, కర్ణాటక క్రికెట్ సంఘం (కేఎస్సీఏ) నష్ట పరిహారాన్ని ప్రకటించింది. సంబరాల సందర్భంగా తొక్కిసలాట జరిగి అభిమానులు మరణించడంపై ఫ్రాంఛైజీ, కేసీఏ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల నష్ట పరిహారాన్ని ప్రకటించాయి. ఈ సాయం పోయిన ప్రాణాలకు రీప్లేస్ లాంటిది కాదని, దుఖ సమయంలో మరణించిన కుటుంబాలను ఆదుకునేందుకు తమ వంతు ప్రయత్నమిదని సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నాయి. ఇక తొక్కిసలాట జరగడంతో చిన్నస్వామి క్రికెట్ స్టేడియంలో జరగాల్సిన అభినందన సభ, క్రికెటర్ల వ్యాఖ్యానం కూడా రద్దు చేశారు. తాజా తొక్కిసలాట ఘటనపై ఆర్సీబీ అభిమానులతోపాటు క్రికెట్ ప్రేమికులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 18 ఏళ్ల తర్వాత కప్ గెలిచిన ఆనందం కంటే తోటి అభిమానులు చనిపోవడం కలిచి వేస్తుందని పేర్కొన్నారు.ఇక పెద్ద సంఖ్యలో అభిమానులు వస్తారన్న అంచనాతో పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నా ఈ ప్రమాదం జరిగింది. ఆటగాళ్లు నగరంలోకి ఎంటరైనప్పటి నుంచి అభిమానులు వారితోపాటే గుంపులు గుంపులుగా స్వాగతం చెప్పారు. అలాగే సీఎంతో సమావేశం అనంతరం ఓపెన్ టాప్ లో పర్యటన చేయాల్సి ఉండగా, రద్దీ కారణంగా దీన్ని కూడా రద్దు చేశారు. అయితే క్రికెటర్లను చూడాలనే స్టేడియానికి పెద్దయెత్తున అభిమానులు చేరుకోవడం, ఈ క్రమంలో ఎత్తైన గోడలు, చెట్లు, ముళ్ల కంచెలు ఎక్కడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

# లక్ష్మీ నరసింహా' రీరిలీజ్ కూడా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది

## కొత్తగా యాడ్ చేసిన 'మందేసినోడు' సాంగ్ ఫ్యాన్స్, ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది: ప్రెస్ మీట్ లో నిర్మాత బెల్లంకొండ సురేష్

గాడ్ అఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ హిట్ 'లక్ష్మీ నరసింహా' మరోసారి థియేటర్స్ లో అలరించడానికి సిద్ధమైయింది. జయంత్ సి.పరాన్జీ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ నిర్మించిన ఈ చిత్రం 2004లో విడుదలైన ఘన విజయాన్ని అందుకుంది. ఈ చిత్రాన్ని 4కె వెర్షన్‌లో జూన్ 8న థియేటర్స్ లో వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రీ రిలీజ్ చేస్తున్నారు. రీరిలీజ్ వెర్షన్ లో కొత్త పాట యాడ్ చేశారు. 'మందేసినోడు' అంటూ సాగే పాటని భీమ్స్ సిసిరోలియో అన్ స్టాపబుల్ వైబ్ తో కంపోజ్ చేశారు. స్వరాగ్ కీర్తన్ హై ఎనర్జీతో పాడిన ఈ సాంగ్ కి ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ మాస్ ని కట్టిపడేసే లిరిక్స్ అందించారు. రీరిలీజ్ ప్రెస్ మీట్ లో ఈ సాంగ్ ని గ్రాండ్ గా లాంచ్ చేశారు.

ప్రెస్ మీట్ లో నిర్మాత బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా రీరిలీజ్ ని లైఫ్ లో మర్చిపోలేను. 21 ఏళ్ల తర్వాత 'లక్ష్మీ నరసింహా' సినిమాని రీరిలీజ్ చేస్తున్నానంటే నందమూరి అభిమానులకు ఏదో ఒక స్పెషల్, సర్ప్రైజ్ ఇవ్వాలి. ఎలాంటి సర్ ప్రైజ్ అని ఆలోచన వచ్చినప్పుడు.. ఈ సినిమా కోసం రెండు సాంగ్స్ చేశాం. ఒక సాంగ్ ని షూట్ చేసాంగాని సినిమాలో లేదు. ఆ సాంగ్ ని ఎలాగైనా రి రిలీజ్ లో



యాడ్ చేయాలి అని ఆలోచన వచ్చింది. ప్రసాద్ ల్యాబ్స్ లో నెగిటివ్ దొరికింది. కానీ సౌండ్ దొరకలేదు సౌండ్ లేదు. ఓన్లీ పిక్చర్ ఉంది. పిక్చర్ ప్రింట్ చేసి ఫస్ట్ చంద్రబోస్ గారికి, తర్వాత డైరెక్టర్ గారికి, బీమ్స్ కి పంపించాను. వాయిస్, లిరిక్ రాసి రికార్డు చేయాలని చెప్పాను. బోస్ గారు ఇది ఎలా పాజిబుల్ అన్నారు. చేస్తేనే పాజిబుల్ అవుతుందని చెప్పాను. ఒకసారి ప్రయత్నించమని చెప్పాను. అయితే ఈ ప్రయత్నాన్ని అద్భుతంగా చేశారు. ఈ పాటని డిస్ట్రిబ్యూటర్స్ కి వినిపిస్తే పాట అద్భుతంగా ఉంది కొత్త సినిమాల్లో పెట్టండి బ్లాక్ బస్టర్ అవుతుంది అని చెప్పారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నందమూరి అభిమానులు ఈ సినిమాని ఈ సినిమాని మళ్లీ మళ్లీ పెద్ద హిట్ చేయాలని కోరుతున్నాను. బాలయ్య బాబు బర్త్ డే కి వస్తుంది. ఇందులో కొత్త సాంగ్ ఉంది. 4k లో చాలా కష్టపడి మౌనిక రెడ్డి, అభిలాష్ రెడ్డి గారు, వంశీ ఈ సినిమాని రెడీ చేశారు. నేనప్పుడు తీసిన దాని కంటే ఇప్పుడు స్క్రీన్ మీద బ్రహ్మాండంగా కనిపిస్తుంది. జయంతి అప్పుడు ఇప్పుడు ఒకేలా వున్నారు. మంచి కథ ఉంటే మళ్లీ సినిమా చేద్దామని చెప్పాను. రీ రిలీజ్ కు ఇంత అద్భుతమైన సాంగ్ ఇచ్చిన భీమ్స్ గారికి, చంద్రబోస్ గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. అందరికీ థాంక్ యూ' అన్నారు.

డైరెక్టర్ జయంత్ సి.పరాన్జీ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సురేష్ గారికి థాంక్యూ. ఇలాంటి కొత్త ఐడియాలన్నీ సురేష్ గారికి వస్తాయి. ఆడియో లేని ఈ సాంగ్ కి ఏదైనా చేద్దామని ఆయన అన్నప్పుడు నేను ఇంపాజిబుల్ అని చెప్పాను. ఆయన, చంద్రబోస్, భీమ్స్ కలిసి ఈ అద్భుతం చేశారు. ఒక ఇంపాజిబుల్ టాస్క్ ని పాజిబుల్ చేసి చూపించారు. ఇళయరాజా గారు ఇలాంటి ఒక ప్రయోగం చేశారని ఎప్పుడో విన్నాను. అయితే అది కూడా ఒక మాంటేజ్ సాంగ్. కానీ ఒక డాన్స్ బీట్ నెంబర్ కి ఇలా చేయడం అనేది వెరీ వేర్. నిజంగా వారికి హ్యాట్సాఫ్ చెబుతున్నాను. రామానాయుడు గారు, దత్తు గారు, అరవింద్ గారి తర్వాత ఇండస్ట్రీలో నాలుగో పిల్లర్ సురేష్ గారు. రీ రిలీజ్ లో సినిమాని అందరూ చూసి ఎంజాయ్ చేయండి. జై బాలయ్య'అన్నారు.

చంద్రబోస్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. భీమ్స్ కష్టపడుతూ ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ వచ్చాడు. తన మాటలు వింటుంటే ఆనంద భాష్పాలు వస్తున్నాయి. తనకి పాటలు రాయడానికి నేను ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను. సురేష్ గారు నన్ను చాలా అభిమానించే నిర్మాత. నా జీవితాన్ని చరితార్థం చేసిన మౌనంగానే ఎదగమని పాటని సురేష్ గారి సినిమాలోనే రాశాను. జయంత్ గారు నన్ను ఎంతో ప్రోత్సహించే దర్శకుడు. ఇప్పుడు జయంతి గారితో సురేష్ గారితో అందరితో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది. నా 31 ఏళ్ల సినీ సాహిత్య ప్రయాణంలో అతి విచిత్రమైనటు వంటి విన్యాసం చేసిన పాట. ముందు ఈ పాటని చిత్రీకరించారు. ఈ పాట స్థానంలో మరో పాటని చిత్రీకరించారు. అది సినిమాలో పెట్టారు. ముందు చిత్రీకరించిన పాట అలానే ఉండిపోయింది.ఈ తరుణంలో ఈ పాటని ఆడియన్స్ కి చూపించాలని ఆలోచన సురేష్ గారికి వచ్చింది. కేవలం విజువల్ మాత్రమే ఉంది. లిప్పు, డాన్స్ మూమెంట్ మాత్రమే ఉంది. మూమెంట్ ని డీకోడ్ చేసి ట్రాక్ చేయాలి. నేను మొదట ఆ పాట చూడగానే అసాధ్యమనిపించింది. కానీ ఇలాంటి అసాధ్యాన్ని చేస్తే మనం ఒక చరిత్రగా చెప్పుకోవచ్చు. ఒక మధురమైన ఘటనగా నిలిచిపో తుంది అని ఆలోచించి మెల్లమెల్లగా తాళం లయ టెంపో ని డీకోడ్ చేసుకుంటూ వచ్చాను. నేను అలా రాసిన పాటకి ఒక్క అక్షరం కూడా మార్చకుండా ట్యూన్ చేసి అద్భుతంగా పాటని కంపోజ్ చేశాడు బీమ్స్. ఈ పాటని బాలయ్య బాబు అభిమానులు అందరికి అంకితం ఇస్తున్నాం'అన్నారు.

భీమ్స్ సిసిరోలియో మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ పాటకి పనిచేయడం చాలా స్పెషల్. చాలా ఇష్టంగా పని చేశాను. మణిశర్మ గారికి నేను ఏకలవ్య శిష్యుడిని. ఆయనని మనసులో పెట్టుకుని ఆయనని ప్రేమిస్తూ ఈ పాటకి మ్యూజిక్ చేశాను. ఆయనకి జీవితకాలం రుణపడి ఉంటాను. చంద్రబోస్ గారితో కలిసి పని చేయాలని ఎప్పటినుంచో ఎదురుచూ స్తున్నాను. ఆ అవకాశం ఈ పాటతో రావడం అదృష్టంగా భావిస్తున్నాను. బాలయ్య గారు చంద్రబోస్ గారు, సురేష్ గారు ఇలాంటి గొప్ప వారితో కలిసి ఒక పాట చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. అందరికీ ధన్యవాదాలు. ఈ పాట మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను'అన్నారు.

స్వరాగ్ కీర్తన్ మాట్లాడుతూ.. బాలయ్య గారు కి పాట పాడడం నా అదృష్టం. ఈ అవకాశం ఇచ్చిన భీమ్స్ అన్నకి థాంక్యూ. ఈ పాటని అందరూ ఆదరించాలని కోరుకుం టున్నాను. అందరూ చూసి ఎంజాయ్ చేయాలని కోరుకుంటు న్నాను'అన్నారు. మౌనిక మాట్లాడుతూ.. ఈ సినిమాని రిలీస్ చేయడం చాలా ఆనందంగా ఉంది. బాలకృష్ణ గారి బర్త్ డే సందర్భంగా ఈ సినిమాని రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. మాకు ఈ అవకాశం ఇచ్చిన సురేష్ గారికి థాంక్యూ. భీమ్స్ గారికి చంద్రబోస్ గారికి థాంక్యూ. ఈ సాంగ్ బిగ్ బ్లాస్ట్ కాబోతోంది. ఆడియన్స్, ఫ్యాన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు'అన్నారు.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎమోషనల్ పోస్ట్ చేసిన హీరోయిన్ నభా నటేష్

ఈ రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చెట్టును కౌగిలించుకున్న ఫొటోను షేర్ చేస్తూ ఎమోషనల్ పోస్ట్ చేసింది హీరోయిన్ నభా నటేష్. ఆమె ఇన్ స్టా గ్రామ్ ద్వారా చేసిన ఈ పోస్ట్ నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ పోస్ట్ తో నేచర్ గురించి నభా బ్యూటిఫుల్ మెసేజ్ ఇచ్చిందంటూ నెటిజన్స్ కామెంట్స్ రాస్తున్నారు. తన సోషల్ మీడియా పోస్ట్ లో నభా స్పందిస్తూ – ఈ రోజు ఒక చెట్టును కౌగిలించుకు న్నాను...ఆ చెట్టు కూడా నన్ను తిరిగి కౌగిలించుకుందనే భావన కలిగింది. ఎంతో అందమైన ఈ ప్రపంచాన్ని చూసేందుకు వచ్చిన అతిథులం మనం. ఇక్కడ ప్రకృతి మనకెన్నో గొప్ప అనుభవాలు ఇస్తోంది. ఈ ప్రకృతిని, పర్యావరణాన్ని అనుభూతి చెందడం మాత్రమే మనకున్న హక్కు. ఈ సంతోషాలు ఇచ్చిన నేచర్ కి రుణపడి ఉంటాను. అని పేర్కొంది.

ప్రస్తుతం పలు ఇంట్రెస్టింగ్ మూవీస్ లో నటిస్తోంది నభా నటేష్. నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభుతో పాటు మరో ప్రెస్టీజియస్ మూవీ నాగబంధంలో నటిస్తోంది. ఈ రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలుగా రూపొందుతు న్నాయి. త్వరలో స్వయంభు, నాగబంధం సినిమాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. మరికొన్ని క్రేజీ చిత్రాలు నభా లైనప్ లో ఉన్నాయి.

## మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల, సుధాకర్ చెరుకూరి, SLV సినిమాస్ సినిమా గ్రాండ్ గా లాంచ్ - 2026 సంక్రాంతికి థియేటర్లలో రిలీజ్

ఎలక్ట్రిక్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎఫర్ట్ లెస్ యాక్టింగ్, అద్భుతమైన కామిక్ టైమింగ్ తో అలరించే మాస్ మహారాజా రవితేజ, ఫ్యామిలీ ఎంటర్టైనర్ల మాస్టర్, దర్శకుడు కిషోర్ తిరుమలతో కలిసి RT76 ప్రాజెక్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. క్యాలిటీ, హై ఎంటర్ టైన్మెంట్ వాల్యూస్ తో సినిమాలని అందించడంలో పాపులరైన ప్రతిష్టాత్మక SLV సినిమాస్ బ్యానర్‌పై సక్సెస్ ఫుల్ నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



క్రేజీ కాంబినేషన్‌లో రాబోయే ఈ చిత్రం ఈరోజు ముహూర్తపు వేడుకతో ఘనంగా ప్రారంభమైంది.

దర్శకుడు కిషోర్ తిరుమల, రవితేజ సిగ్నేచర్ స్టయిల్, కామెడీతో కూడిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ని రాశారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే ఈ కథలో రవితేజ తనదైన ఎనర్జీతో అలరించనున్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రవితేజ వెరీ స్టైలిష్ అవతార్‌లో, డిజైనర్ సూట్ ధరించి కనిపిస్తు న్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ సీటులో హాయిగా కూర్చున్న అతను, ముందు సీటుపై ఒక కాలు క్యాజువల్‌గా ఆనించి, ఒక చేతిలో వైన్ బాటిల్, మరో చేతిలో పుస్తకంతో కనిపించడం అదిరిపోయింది. ఇది ఇప్పటివ రకు రవితేజ మోస్ట్ స్టైలిష్ లుక్‌ను సూచిస్తుంది. అతను పట్టుకున్న పుస్తకంలో "సీ ఇట్ & సే ఇట్" స్పానిష్‌లో ఉంది, ఇది అతని పాత్రపై ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. బ్లాక్‌బస్టర్ ధమాకా కోసం చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను అందించిన తర్వాత భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి రవితేజతో మళ్ళీ వర్క్ చేస్తున్నారు. ప్రసాద్ మూరెళ్ల డీవోపీగా పని చేస్తున్నారు. అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ చేస్తున్నారు. AS ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్. RT76 రెగ్యులర్ షూటింగ్ జూన్ 16 నుండి హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది. ఈ చిత్రం 2026 సంక్రాంతికి థియేటర్లలో రిలీజ్ కానుంది.



## నవీన్ చంద్ర, హను రాఘవపూడి, వారాహి చలనచిత్రం కల్ట్ క్లాసిక్ "అందాల రాక్షసి" జూన్ 13న గ్రాండ్ రీరిలీజ్

ప్రేక్షకుల మనసుల్ని గెలిచిన కల్ట్ క్లాసిక్ హిట్ 'అందాల రాక్షసి' మరోసారి అలరించడానికి సిద్ధమైంది. ఈ ఎవర్ గ్రీన్ లవ్ స్టోరీ జూన్ 13న రీరిలీజ్ కాబోతోంది.నవీన్ చంద్ర, రాహుల్ రవీంద్రన్, లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహించారు. వారాహి చలనచిత్రం బ్యానర్‌పై సాయి కొర్రపాటి, ఎస్.ఎస్. రాజమౌళి నిర్మించిన ఈ చిత్రం ఆగస్టు 10, 2012 న విడుదలై ఘన విజయాన్ని సాధించింది.భిన్నమైన ప్రేమ కథ, లోతైన భావోద్వేగాలతో ప్రేక్షకుల మనసులో నిలిచిపోయేలా ఈ సినిమా అద్భుతంగా తెరకెక్కించారు దర్శకుడు హను రాఘవపూడి. రధన్ మ్యూజిక్ ఎవర్ గ్రీన్ గా నిలిచింది. ఇందులో పాటలన్నీ సూపర్ హిట్ గా ఆకట్టుకున్నాయి.ఈ సినిమాకు కల్ట్ ఫాలోయింగ్ ఉంది. ఇప్పుడీ మ్యాజిక్ మళ్లీ బిగ్ స్క్రీన్ పై ఎక్స్‌పీరియన్స్ చేయడానికి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూ స్తున్నారు.

## లోకేశ్ కనగరాజ్‌తో అమిర్ చిత్రం.. ధృవీకరించిన బాలీవుడ్ స్టార్

బాలీవుడ్ స్టార్ హీరో అమిర్ ఖాన్ ప్రస్తుతం ఆయన చిత్రం 'సితారే జమీన్ పర్' ప్రమోషన్స్‌ల్లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా తాజాగా అమిర్ ప్రెస్ మీట్‌ల్లో పాల్గొని పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన తదుపరి చిత్రాల గురించి కూడా మాట్లాడారు.. ఓ విలేకరి 'పీకే 2' గురించి ప్రశ్నించగా.. 'అది కేవలం ప్రచారం మాత్రమే. ఆ ప్రాజెక్టు గురించి నాకు ఎలాంటి సమాచారం లేదు. 'దాదా సాహెబ్ ఫాల్కే' పై సినిమా చేయడానికి సన్నద్ధమవుతున్నాం. తప్పకుండా సినిమా చేస్తాం. రాజ్ కుమార్ హిరాణీ, నేను ఆ పనిలోనే ఉన్నాం. 'మహాభారతం' పై సినిమా చేయాలని నా 25 ఏళ్ళ కళ. అది కేవలం సినిమా మాత్రమే కాదు. దానిని ఒక యజ్ఞంలా ఎంతో క్రమశిక్షణతో చేయాలి. అందుకు అనుగుణంగా సన్నాహాలు జరుగుతున్నాయి. నా కల నెరవేరుతుందో, లేదో తెలియదు. చూడాలి' అని తెలిపారు. లోకేష్ కనగరాజ్ తో మూవీ గురించి అడగగా..అవును నిజమే.. మేమిద్దరం ఓ సినిమా చేస్తున్నాం. ప్రస్తుతం దాని పనుల్లోనే బిజీగా ఉన్నాం. సూపర్ హీరో జానర్లో ఈ కథ ఉంటుంది. భారీ స్థాయిలో యాక్షన్ మూవీగా రాబోతుంది. వచ్చే ఏడాది జూన్ తర్వాత దీనిని పట్టాలెక్కించాలనుకుంటున్నాం. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్ట్ గురించి ఇంతకు మించి ఏమీ చెప్పలేను. రెండేళ్ల తర్వాత దీని గురించి చర్చించుకుందాం' అని అమిర్ కుండబద్దలు కొట్టాడు. ఆమిర్ ఖాన్, కోలీవుడ్ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలిసి ఒక సినిమా చేయబోతున్నట్లు– గత ఏడాది నుంచి వార్తలు వైరలవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ– ఇచ్చాడు మిస్టర్ ఫర్‌ఫెక్ట్. భవిష్యత్‌లో లోకేష్‌తో సినిమా ఉండబోతుందని కన్ఫర్మ్ చేశాడు. ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమిర్.. లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక సూపర్ హీరో సినిమా చేయబోతున్నట్లు– అధికారికంగా ధృవీకరించారు. ఇది ఒక భారీ యాక్షన్ సినిమా అని, 2026లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. 'సితారే జమీన్ పర్' సినిమా విడుదలైన తర్వాత లోకేష్ కనగరాజ్ సినిమానే తన తొలి ప్రాజెక్ట్ అని ఆమిర్ ఖాన్ క్లారిటీ ఇచ్చాడు. ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756